



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 91 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం | 11 డిసెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-




### మెగాబ్రదర్స్
## అరుదైన ఘనత !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయంతో ఇప్పుడు మెగా ఫ్యామిలీ పైన ఆసక్తికర చర్చ జరుగుతుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తారని తాజాగా వచ్చిన ప్రకటన మెగా ఫ్యామిలీ పై చర్చకు కారణమైంది. మెగా ఫ్యామిలీలో ముగ్గురు అన్నదమ్ములు అందరూ మొనగాళ్లే అని ఇప్పుడు మెగా అభిమానులలో ఆసక్తికర చర్చ జరుగుతుంది. సినిమాలలో మెగా బ్రదర్స్ మెగా ఫ్యామిలీలో చిరంజీవి హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకొని మెగాస్టార్ గా ఎదిగారు. ఇక మెగాస్టార్ చిరంజీవితో పాటు రాక్షసుడు సినిమాతో నాగబాబు నటుడిగా పరిచయమై పలు చిత్రాలలో హీరోగా నటించాడు. ఆ తర్వాత నిర్మాతగా పలు సినిమాలను తీశాడు. నిర్మాతగా నాగబాబు తీసిన సినిమాలు పెద్దగా సక్సెస్ సాధించలేకపోయాయి. "మధ్యలోనే ఆగిపోయిన మెగాస్టార్ చిరంజీవి సినిమాలు" సినిమాలే కాదు రాజకీయాలలోనూ మెగా బ్రదర్స్

మిగతా 2లో..

### మూడు కుటుంబాలు
# ఆరు పదవులు



## చెప్పిందేంటి - చేస్తోందేంటి

తండ్రి - తనయుడు, అన్నా - తమ్ముడు, బాబాయ్ - అబ్బాయ్.
ఇదీ కూటమి పాలనలో పదవుల పంపకాల్లో అమలు చేస్తున్న ఫ్యామిలీ ప్యాక్.
చంద్రబాబు గతం కంటే ఇప్పుడు భిన్నంగా అమలు చేస్తున్న నిర్ణయాలు చర్చకు వస్తున్నాయి. కూటమి ధర్మం పేరుతో మెగా- నారా, నందమూరి కుటుంబాలకే ప్రాధాన్యత దక్కుతుందనే అభిప్రాయం ఉంది. రాజ్యసభ సభ్యులు..
నాగబాబును మంత్రి చేయాలనే నిర్ణయంతో ఫ్యామిలీ ప్యాక్ రాజకీయాలు కూటమి పార్టీల్లో ఆసక్తి కర చర్చకు కారణమవుతున్నాయి.

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
నాడు జగన్ పైన ఫ్యామిలీ ప్యాక్ రాజకీయాల పైన పవన్ కీలక వ్యాఖ్యలు చేసారు. కుటుంబ రాజకీయాలు చేయకూడదని పవన్ పదే పదే చెప్పుకొచ్చారు. ప్రజారాజ్యం పైనా నాడు కుటుంబ పార్టీ అనే ముద్ర ఉండేది. చంద్రాబు గతంలో ఎన్నడూ నారా - నందమూరి కుటుంబ సభ్యులకు లెక్కకు మించి పదవులు కట్టబెట్ట లేదు. కుటుంబ సభ్యులను ప్రోత్సహించకుండా జాగ్రత్త పడే వారు. 2014 ఎన్నికల్లో టీడీపీ గెలుపులో లోకేష్ కీలకంగా వ్యవహరించినా.. 2017ల

మిగతా 2లో..

### చంద్రబాబుతో
## వంగవీటి రాధా భేటీ!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యుల ఎంపికలో కీలక సమీకరణాలు చోటు చేసుకున్నాయి. చివరి నిమిషం వరకు రేసులో ఉన్న మెగా బ్రదర్ నాగబాబుకు రాజ్యసభ దక్కలేదు. రాష్ట్ర మంత్రివర్గం లోకి నాగబాబును తీసుకోవా లని చంద్రబాబు నిర్ణయిం చారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో వంగవీటి రాధా భేటీ ఆసక్తి కరంగా మారింది. ఈ సమావే శంలో రాధాకు చంద్రబాబు కీలక హామీ ఇచ్చినట్లు సమాచారం.

**తాజా నిర్ణయాలతో :** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి

మిగతా 2లో..

### భారతీయులకు యూఎస్ విద్యార్థి
## వీసాల్లో తగ్గుదల?



**వాషింగ్టన్ :** అమెరికాలోని ఇంటర్నేషనల్ విద్యార్థుల్లో తొలిసారిగా భారత్ అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. అక్కడ ఉన్న విదేశీ విద్యార్థుల్లో ఎన్నో ఏళ్లుగా ప్రథమ స్థానంలో ఉన్న చైనాను వెనక్కి నెట్టిన

మిగతా 2లో..

### పార్లమెంటుకు వినూత్న బ్యాగులతో
## రాహుల్-ప్రియాంక

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
పార్లమెంట్ శీతాకాల సమా వేశాలు రసవత్తరంగా సాగుతున్నాయి. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా సమావే శాలు వాయిదాలు పడుతూ మళ్లీ ప్రారంభం అవుతున్నాయి. ముఖ్యంగా అదానీ లంచాలపై విచారణ చేపట్టాలంటూ సమావేశాలు ప్రారంభం నాటి నుంచి కాంగ్రెస్ పట్టుబ డుతూనే ఉంది. అదానీ అంశాన్ని టార్గెట్‌గా చేసి నిరసనలు తెలుపుతూనే ఉంది. తాజాగా

మిగతా 2లో..



### లోకేష్ నియోజకవర్గంలో
## కొత్త చిక్కు ?

ంటటంంస



**మంగళగిరి, విశ్వంవాయిస్ న్యూస్ :**
మంత్రి నారా లోకేష్ సొంత నియోజకవర్గం మంగళగిరిలో కొత్త చిక్కు తెరమీదికి వచ్చింది. నియోజకవ ర్గంలో నిరుద్యోగులకు ఉపాధి చూపిస్తానని నారా లోకేష్ ఎన్నికలకు ముందు ప్రచారం చేశారు. ఎంత మంది ఉంటే అంతమందికీ ఉపాధి చూపిస్తానన్నారు. ఈ క్రమంలోనే తాజాగా స్కిల్ సెన్సస్(నైపుణ్య గణన) చేపట్టారు. నియోజకవర్గంలోని ప్రతిమండలం, గ్రామం, వీధిలో ఉన్న నిరుద్యోగులను గుర్తించారు. అయితే.. వీరి సంఖ్య తాను ఊహించిన దానికంటే కూడా.. ఎక్కువగా ఉండడంతో నారా లోకేష్ నివ్వెర పోయారు. దాదాపు 70 వేల మందికిపైనే.. నిరుద్యోగులు మంగళగిరిలో ఉన్నారని తాజాగా అధికారులు ఆయనకు నివేదించారు. వీరిలోనూ మహిళలు ఎక్కువగా ఉన్నారని, వీరంతా కూడా.. ఉన్నత విద్యను చదువుకు న్నవారేనని చెప్పారు. కానీ, ఉపాధి, ఉద్యోగాలు లేకపోవడంతో ఇంటికే పరిమితం అయ్యారని స్కిల్ సెన్సస్‌లో పేర్కొన్నారు. ముఖ్యంగా 40 ఏళ్ల

మిగతా 2లో..

## వైసీపీలో కొత్త చర్చ


### ఆ రెండూ కాదు జగన్...



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
తాను ఎన్నికల్లో ఓటమి పాలు కావడానికి అతి మంచితనం, అతి నిజాయతీ ప్రధాన కారణాలు అంటూ ఇటీవల తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ పార్టీ నేతలతో మాట్లాడుతూ ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. అయితే దానిని విన్న వారు రకరకాలైన కామెంట్స్ సోషల్ మీడియాలో చేశారు. వాటి సంగతి పక్కన పెడితే జగన్ పార్టీ అధినేతగా తీసుకునే నిర్ణయాలే వైసీపీ కొంప ముంచుతున్నాయని అంతా

మిగతా 2లో..

### నాయకత్వ మార్పుపై తేల్చేసిన
## విజయసాయిరెడ్డి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
వన్ నేషన్- వన్ ఎలక్షన్ నిర్వహణ దిశగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి వడివడిగా అడుగులు వేస్తోంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి రంగం సిద్ధం చేసింది. ఈ అయిదేళ్ల కాలంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను నిర్వహించబోతోన్నామనే సంకేతాలను పంపిం చింది. గతంలో ఈ జమిలి ఎన్నికలను నిర్వహించ డానికి గల

మిగతా 2లో..

### వర్మ శిబిరంలో
## కల్లోలం.. !



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**
జనసేన కీలక నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తున్నట్టు స్వయంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే.. ఈ ప్రకటన సాదాసీదాగానే ఆయన చేసినా.. రాజకీయ వర్గాల్లోనే కాకుండా.. రాష్ట్రంలోనూ సంచలనంగా మారింది. ఉభయ సభలకు ప్రాతిని ధ్యం లేని నాగబాబుకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం ఆశ్చర్యంగానూ అనిపిం చింది. అయితే

మిగతా 2లో..

## సారా అమ్మేవారు పద్ధతి మార్చుకోండి



3

### సామాన్యులకు రక్షణ, భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా
## రెవిన్యూ సదస్సులు

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
ముమ్మిడివరం డిసెంబర్ 10: ప్రజల భూముల హక్కుల పరిరక్షణకు, భూ కబ్జాల నుండి సామాన్యులకు రక్షణ, భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా సదస్సులు నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. స్థానిక మండల పరిధిలోని చిన్న కొత్తలంక గ్రామంలో రెవెన్యూ సదస్సు లు ఆయన ప్రారంభించారు ముందుగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి ఆర్ డి ఓ కే మాధవి. గ్రామ సభ వద్ద ఏర్పాటు చేసిన ఆర్జీ నమోదు కౌంటర్, రెవె న్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డు ల కౌంటర్లను వారు పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సరస్సుల నిర్వహణ ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు . రెవిన్యూ సదస్సులు అంకితభావం జవాబు దారి తనతో పారదర్శకంగా నిర్వహించి

మిగతా 2లో..




# ఎడిటర్ వాయిస్

## వేటాడే ధర్మం

తమ విద్వేష ఎజెండా అమలుకు, ఉన్మాద చర్యలకు అడ్డొచ్చిన వారిని బిజెపి, ఆర్ఎస్ఎస్ పరివారం ఏ విధంగా కక్షకట్టి వేటాడి వెంబడించి చిత్రవధలకు గురి చేస్తాయో గుజరాత్ మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ ఉదంతం తిరుగులేని ఉదాహరణ. ఆలిండియా సర్వీస్ పోలీస్ అధికారికే ఇంతటి ఘోర అనుభవం ఎదురైందంటే, ఇక సాధారణ వ్యక్తుల పరిస్థితేంటో తలచుకుంటే భయం కలుగుతుంది. దాదాపు 27 సంవత్సరాల నాడు పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిని నేరం ఒప్పుకోవాలని ప్రమాదకర ఆయుధాలతో, కరెంట్ షాక్‌లతో టార్చర్ పెట్టారన్న కేసులో సంజీవ్ భట్‌ను నిర్దోషిగా గుజరాత్‌లోని పోర్‌బందర్ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం నిర్దోషిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ సందేహింపజాలని సాక్ష్యాధారాలు చూపలేకపోయిందని, ఒక ప్రభుత్వ అధికారి ప్రాసిక్యూషన్‌కు సరైన అనుమతి తీసుకోలేదని కోర్టు తప్పుబట్టింది. కాగా రెండున్నర దశాబ్దాలకుపైన తనపై నమోదైన అభియోగాలు తప్పుడువని నిరూపించుకోడానికి పోలీస్ అధికారి భట్ పడ్డ వ్యయప్రయాసలు, ఎదుర్కొన్న మానసిక వ్యధ మాటల్లో చెప్పలేం. ఇక్కడితోనే న్యాయ పోరాటం ఆగిపోయిందని కాదు. భట్ పూర్తిగా బయట పడ్డారనుకోడానికి వీల్లేదు.

ఎంతటి వారినైనా బిజెపి ఏ రకంగా అక్రమ కేసుల్లో ఇరికిస్తుందో భట్ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే అర్థమవుతుంది. 1994లో ఆర్‌డిఎక్స్, ఇతర భయంకర అక్రమ ఆయుధాల ల్యాండింగ్‌పై పోలీసులు 22 మందిపై టాడా కేసు పెట్టి అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ సబర్మతి జైలులో ఉన్న నరన్ జాదవ్, ఇతర నిందితులను 1997లో పి.టి. వారెంట్‌పై పోర్‌బందర్‌కు విచారణకై తరలించారు. అక్కడ పోలీస్ కస్టడీలో నేరం ఒప్పుకోవాలంటూ ఎస్పిగా ఉన్న భట్, కానిస్టేబుల్ వాజుభాయి చౌ తమను టార్చర్ చేశారని నిందితుడు నరన్ జాదవ్ మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేశాడు. కొన్నేళ్ల విచారణ అనంతరం 2013లో భట్, చౌలపై ఎఫ్ఐఆర్ నమోదుకు మేజిస్ట్రేట్ ఆదేశించారు. తీర్పు వచ్చే లోపు కానిస్టేబుల్ చౌ చనిపోయాడు. ఉగ్రవాద నిరోధక చట్టం టాడా కేసులోని నిందితుడి ఫిర్యాదుపై ఇన్నేళ్లు ఒక ఐపిఎస్ అధికారిపై కేసు నడవడం స్థానిక బిజెపి ప్రభుత్వ ప్రోద్బలం లేకుండా అసంభవం. 61 సంవత్సరాల మాజీ ఐపిఎస్ మరో రెండు కేసుల్లో శిక్ష పడి రాజ్‌కోట్ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. ఇవి కూడా బిజెపి వెనుకుండి బనాయించిన కేసులే కావడం గమనార్హం. సంజీవ్ భట్‌పై బిజెపికి ఎందుకంత కక్షనో అర్థం కావాలంటే కాస్త వెనక్కి వెళ్లాలి. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం 1990లో ఎల్‌కె అద్వానీ చేపట్టిన దేశ వ్యాప్త రథయాత్రను నిలిపేశాక గుజరాత్‌లో పెద్ద ఎత్తున మత అల్లర్లు రేగాయి. జామ్‌జోధ్‌పూర్ పట్టణంలో బంద్‌లో ఘర్షణలు సృష్టిస్తున్న 150 మందిని పోలీస్ అధికారిగా ఉన్న భట్ అదుపులోకి తీసుకున్నారు. వారిని విడిచిపెట్టాక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. దాన్ని లాకప్ మరణంగా చిత్రీకరించడంతో ఆ కేసులో భట్ జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఒక లాయర్‌ను డ్రగ్స్ కేసులో 1996లో ఇరికించిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. 2002లో గుజరాత్ మత అల్లర్ల విషయంలో అబద్ధపు సాక్ష్యాలు సృష్టించారన్న కేసులో సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాడ్, నాటి డిజిపి శ్రీకుమార్‌తో పాటు భట్ కూడా నిందితుడు. అన్నింటికీ మించి 2002లో గోధ్రా అనంతర మారణకాండకు అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ప్రమేయం ఉందని భట్ అఫిడవిట్ ఇవ్వగా సిట్ తోసిపుచ్చింది. ఈ కార్పణ్యంతోనే భట్‌ను ఏవో సాకులు చెప్పి సర్వీస్ నుంచి 2015లో గుజరాత్ ప్రభుత్వం సస్పెండ్ చేయగా, కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏకంగా సర్వీస్ నుంచి తొలగించింది. న్యాయం కోసం భట్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బిజెపి, మోడీ కక్ష కడితే ఇలా ఉంటుందని భట్ జీవితం ద్వారా తెలుస్తుంది. పైశాచికంగా సామూహిక అత్యాచారానికి గురై, కుటుంబాన్ని కోల్పోయిన బిల్కిస్‌బానో కేసులో శిక్ష



అనుభవిస్తున్న ముద్దాయిలకు చట్టం, రాజ్యాంగం, కోర్టులను కాలరాసి క్షమాభిక్ష పెట్టగలరు. భీమాకోరేగావ్ వంటి కేసుల్లో అక్రమంగా ఇరికించి ఏళ్లకు ఏళ్లు బెయిల్ రాకుండా అడ్డుకోనూగలరు. తమ దారికి రాని భట్ వంటి సిన్సియర్ అధికారులను వెంటాడి వేధిస్తారు. ఇదీ బిజెపి, మోడీ, సంఘ్ పరివారం ధర్మం, నీతి!

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## అరుదైన ఘనత !

అటు చిరంజీవితోనే కాకుండా ఇటు పవన్ కళ్యాణ్ తో గుడుంబా శంకర్, రామ్ చరణ్ తో తెరకెక్కించిన ఆరంజ్ సినిమాలు కూడా నాగబాబును దెబ్బతీశాయి. ఇక పవన్ కళ్యాణ్ కూడా సినిమాలలో ఎంట్రీ ఇచ్చి హీరోగా సత్తా చాటి పవర్ స్టార్ మార్కును సొంతం చేసుకున్నాడు. ముగ్గురు అన్నదమ్ములు సినీ పరిశ్రమలో తమదైన శైలిలో పనిచేశారు. ఇక రాజకీయాలలో కూడా అందరూ తమ మార్కును నిరూపించుకుంటున్నారు. ముగ్గురు మంత్రులుగా మెగా ఫ్యామిలీ నుండి చిరంజీవి గతంలో కేంద్ర మంత్రిగా పనిచేయగా ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం గా రాజకీయాలలో తన మార్క్ చూపిస్తూ జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారారు. ఇక తాజాగా పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు చంద్రబాబు క్యాబినెట్ లోకి చేరనున్నారు. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని స్వయంగా చంద్రబాబు ప్రకటించడం మెగా అభిమానుల్లో సంతోషానికి కారణమైంది. మొదటి నుంచి నాగబాబు 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు చిరంజీవికి అండగా నిలిచాడు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెడితే పవన్ కళ్యాణ్ కు అండగా నిలిచి తన వంతు సహకారాన్ని అందించాడు. ఇక ఇప్పుడు నాగబాబుకి కూడా మంత్రి పదవి ఇవ్వనుండడంతో ఒకే ఫ్యామిలీ నుంచి ముగ్గురు సినిమాలలో చేయడం మాత్రమే కాదు రాజకీయాలలోనూ మంత్రులుగా అవకాశం దక్కించుకోవడం అరుదైన సంఘటనగా అభిమానులు భావిస్తున్నారు. మెగా ఫ్యామిలీలో ముగ్గురు మొనగాళ్ళు మెగా ఫ్యామిలీ ఈ అరుదైన రికార్డును సొంతం చేస్తుందని కితాబిస్తున్నారు. ఇది మనదేశంలో ఇప్పటివరకు ఏ ఫ్యామిలీ సాధించని అరుదైన రికార్డుగా మెగా అభిమానులు చెబుతున్నారు. ఏది ఏమైనా మెగా ఫ్యామిలీలో ముగ్గురు మొనగాళ్ళు.. ముగ్గురు మంత్రులు అని పెద్ద ఎత్తున చర్చ జరుపుతున్నారు.

## ఆరు పదవులు

మంత్రివర్గ విస్తరణ వరకు మంత్రిగా తన కుమారుడికి అవకాశం ఇవ్వలేదు. ఈ సారి ఎన్నికల్లో లోకేష్ నేరుగా పార్టీ విజయం కోసం పని చేసారు. లోకేష్ ఇప్పుడు మంత్రివర్గంలో కీలకంగా మారారు. భవిష్యత్ ను దృష్టి లో ఉంచుకొని లోకేష్ ను చంద్రబాబు తీర్చి దిద్దుతున్నారనే అభిప్రాయం ఉంది.

**నారా - నందమూరి - మెగా :** కూటమి గెలుపులో పవన్ కీలకంగా వ్యవహరించారు. పవన్ కు డిప్యూటీ సీఎం పదవి దక్కింది. ఇక, జనసేన నుంచి ముగ్గురికి, బీజేపీ నుంచి ఒకరికి మంత్రి పదవులు దక్కాయి. ఇప్పుడు మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి ఖరారైంది. దీంతో.. అన్నా - తమ్ముడు ఇద్దరూ ఒకే మంత్రివర్గంలో పని చేయనున్నారు. గతంలో చిరంజీవి కేంద్ర మంత్రిగా పని చేయగా .. ఇప్పుడు ఈ ఇద్దరు రాష్ట్ర మంత్రులుగా అవకాశం దక్కింది. అదే విధంగా కింజరపు కుటుంబం నుంచి అచ్చెన్నాయుడు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే అధికారంలో ఉండటంతో బాబాయ - అబ్బాయ్ కు ప్రాధాన్యత పెరిగింది.

**బంధుత్వాలు - పదవులు :** ఇక, నందమూరి బాలయ్య ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆయన పెద్దల్లుడు మంత్రిగా ఉండగా ..చిన్నల్లుడు ఎంపీగా ఉన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా.. ఆయన సతీమణ ప్రశాంతి కోవూరు ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. ఇలా యనమల కుటుంబానికి పదవులు ఇచ్చారు. జగన్ హయాంలో కుటుంబ సభ్యులు.. బంధువులకే ప్రాధాన్యత ఇస్తున్నారని నాడు ఇదే కూటమి పార్టీల నేతలు విమర్శించారు. ఇప్పుడు మాత్రం కూటమిలోనూ ఫ్యామిలీ ప్యాక్ అమలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం టీడీపీలో సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. బీదా మస్తాన రావు పైన అభ్యంతరం లేకపోయినా.. సానా సతీష్ కు ఇవ్వటం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గంలోకి నాగబాబును తీసుకోవటం పవన్ ను బుజ్జగించటం కోసమే అనే చర్చ వినిపిస్తోంది. మొత్తంగా కూటమిలో అమలవుతున్న ఫ్యామిలీ ప్యాక్ పై ఎన్నికల్లో గెలుపు కోసం పని చేసిన కేడర్ లో ఆసక్తి కర చర్చకు కారణమవుతోంది.

## వంగవీటి రాధా భేటీ!

ఆరు నెలలు పూర్తవుతోంది. ఎన్నికల సమయంలో సీట్లు త్యాగం చేసిన వారికి.. మూడు పార్టీల్లోని ముఖ్యులకు పదవుల పైన హామీలు ఇచ్చారు. ఇప్పటికి రెండు జాబితాలను ప్రకటించారు. మూడో లిస్టు పైన కసరత్తు జరుగుతోంది. ఇటు రాజ్యసభ .. ఎమ్మెల్సీ పదవుల పైన పలువురు ఆశలు పెట్టుకున్నారు. మూడు రాజ్యసభ స్థానాలకు తాజాగా ముగ్గురు అభ్యర్థులను ఖరారు చేసారు. బీజేపీ నుంచి ఆర్ క్రిష్ణయ్య కు దక్కగా, మిగిలిన రెండు స్థానాలు టీడీపీ నుంచి ఇద్దరిని ఎంపిక చేసారు.

**కూటమిలో పోటీ :** అదే విధంగా ఎమ్మెల్సీ సీట్ల పైన కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే నలుగురు వైసీపీ ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేసారు. వారి రాజీనామాల పైన ఛైర్మన్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఆమోదం పొందితే కొత్తగా ఇవ్వాల్సిన లిస్టు పైన చంద్రబాబు, పవన్ కసరత్తు చేయనున్నారు. ఇదే సమయంలో నాగబాబును మంత్రిగా తీసుకోవాలనే నిర్ణయంతో ఎమ్మెల్సీ సీటు ఇప్పుడు నాగబాబు కు ఒకటి రిజర్వ్ చేయాల్సి ఉంది. ఇక, రాజ్యసభ కోసం చివరి దాకా ప్రయత్నించిన పలువురు టీడీపీ నేతలకు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చి బుజ్జగించేలా కసరత్తు కొనసాగుతోంది. అదే విధంగా మార్చి లో మరో నాలుగు సీట్లు మండలిలో ఖాళీ కానున్నాయి.

**రాధాకు మరోసారి :** ఇక, వంగవీటి రాధాకు 2019 ఎన్నికల ముందే టీడీపీ నుంచి ఎమ్మెల్సీ సీటు పైన హామీ ఉంది. నాడు వైసీపీ నుంచి టీడీపీలో చేరే సమయంలో ఎమ్మెల్సీ ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. దీంతో, టీడీపీ లో చేరిన రాధా ఆ ఎన్నికల్లో పార్టీ కోసం ప్రచారం చేసారు. పార్టీ అధికారంలోకి రాకపోవటంతో హామీ అమలు కాలేదు. 2024 ఎన్నికల్లోకూ కూటమికి మద్దతుగా రాధా ప్రచారంలో పాల్గొన్నారు. ఇక, ఇప్పుడు చంద్రబాబు తో సమావేశంలో ప్రస్తుతం ఖాళీ అవుతున్న మండలి స్థానాల్లో ఒకటి రాధా కు ఇచ్చేలా హామీ లభించినట్లు తెలుస్తోంది. దీంతో..త్వరలో భర్తీ అయ్యే సీట్లలో రాధాకు ఛాన్స్ ఖాయంగా కనిపిస్తోంది.

## వీసాల్లో తగ్గుదల?

భారత్... 2023-24 నాటికి 3.30 లక్షల మంది విద్యార్థులతో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. ఆ విద్యాసంవత్సరంలో చైనా విద్యార్థుల సంఖ్య 2.77 లక్షలు మాత్రమే.మొత్తం మీద అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థులు సుమారు 11.26 లక్షల మంది ఉండగా.. వారిలో 29 శాతం భారతీయులే ఉండటం గమనార్హం. ఈ స్థాయిలో రికార్డ్ సృష్టించిన తర్వాత.. ఈసారి ఆ సంఖ్యలో భారీ తగ్గుదల కనిపించిందనే విషయం చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ గణాంకాలు తెరపైకి వచ్చాయి. అవును... అమెరికాలో ఉన్నతవిద్య అభ్యసించేందుకు మన దేశం నుంచి ఏటా వేల మంది విద్యార్థి వీసాలపై అగ్రరాజ్యానికి వెళ్తుంటారు. అయితే... ఈసారి ఆ సంఖ్యలో భారీ తగ్గుదల కనిపించింది.

## రాహుల్-ప్రియాంక

ఈ రోజు కూడా మరో కీలక సన్నివేశం చోటుచేసుకుంది. లోక్‌సభ సమావేశాలు ప్రారంభం అయిన నాటి నుంచే అదానీ వ్యవహారంపై ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై చర్చ పెట్టాలని పట్టుబడుతున్నాయి. అదానీ లంచాల వ్యవహారంపై చర్చించాలంటూ కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. కానీ.. దానిని స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. సభ్యులు లేవనెత్తిన అంశాలపై తరువాత చర్చిద్దామని సూచించారు. దాంతో ప్రతిపక్ష పార్టీల నేతలు మరింత రెచ్చిపోయారు. సభలో అల్లర్లు చేస్తూనే ఉన్నారు. దాంతో స్పీకర్ ఇప్పటికే చాలా సార్లు సమావేశాలను వాయిదా వేశారు. నిన్న కూడా అదానీ, మోడీ బొమ్మలతో కూడిన మాస్కులు ధరించి ప్రతిపక్ష నేతలు పార్లమెంట్‌కు వచ్చారు. వారితోపాటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ఉన్నారు. అదానీపై అమెరికాలో కేసు నమోదుపై జీపీసీ విచారణ చేపట్టాలంటే డిమాండ్ చేశారు. అయితే.. కొన్ని రోజులుగా కూడా పార్లమెంటు వెలుపల, లోపల విపక్ష సభ్యులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. మంగళవారం సైతం విపక్ష పార్టీల సభ్యులు తమ నిరసనను కొనసాగించాయి. అదానీపై లంచాలపై, ఆయనపై నమోదైన కేసుపై చర్చ జరగాల్సిందేనని పట్టుబడుతున్నారు.

## వైసీపీలో కొత్త చర్చ

అంటున్నరు. దీని మీదనే పార్టీలో చర్చ సాగుతోంది. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి ప్రధాన కారణం ఏకంగా 80కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాలలో సిట్టింగు ఎమ్మెల్యేలను మార్చేయడం. అలా ఎన్నికలకు కొద్ది నెలల వ్యవధి మాత్రమే ఉండగా కొత్త వారిని అక్కడికి షిఫ్ట్ చేయడం పాత వారికి బదిలీలు పేరిట ఎక్కడో అధినాయకుడిగా ఎవరికి పదవులు ఇవ్వాలి ఎవరిని అందలం ఎక్కించాలి అన్నపుడు ఆయన ఎంచుకున్న కొలమానాలు ఏంటి, తీసుకున్న లెక్కలేంటి అన్నది కూడా అపుడూ ఇపుడూ ఎపుడూ చర్చగానే ఉంది. జగన్ ఏరి కోరి అందలాలు ఎక్కించిన వారు వైసీపీ ఓటమి పాలు కాగానే ఫిరాయించి మరీ బయటకు పోతున్నారు. అంతే కాదు సామాజిక న్యాయం అంటూ బలమైన ఒక సామాజిక వర్గాన్ని పక్కన పెట్టి చేసిన ప్రయోగాలకే ఆయన 2024 ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించారు అని అంటున్నారు. ఇక బంధుప్రీతి అని ఆయన ఎక్కడ జడిసారో ఏమో కానీ షర్మిలకు చోటు లేకుండా చేశారు. ఇపుడు కూటమి ప్రభుత్వంలో చూసినా నిన్నటి బీఆర్ఎస్ లో చూసిన తన సొంత కుటుంబీకులకు పదవులు ఇచ్చుకున్నారు. లేటెస్ట్ గా ప్రియాంకా గాంధీని ఎంపీగా చేశారు రాహుల్ గాంధీ. మరి ఇవన్నీ చూస్తూంటే జగన్ మొండిగా షర్మిల విషయంలో వ్యవహరించారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు రాజ్యసభ సీటు ఇచ్చి ఉంటే ఆమె జగనన్న బాణంగానే ఉండేవారని అది పార్టీకి ఎంతో బలంగా ఉండేది అన్న వాదన కూడా ఇపుడు వినవస్తోంది. జనాలు ఏదో అనుకుంటారని భావిస్తూ జగన్ భ్రమలలో తాను ఉంటూ అదే నిజమనుకుంటూ చేసిన రాజకీయాలు కానీ తీసుకున్న నిర్ణయాలు కానీ రాంగ్ అయ్యాయని చివరికి బూమరాంగ్ అయ్యాయని అంటున్నారు. సమర్థులకు పట్టం కడితే వారే పార్టీకి బలంగా నిలబడతారు. అలా కాకుండా ఏవేవో లెక్కలేసుకుని చాలా మంది కొత్త వారిని అనూహ్యంగా తెర మీదకు తెచ్చి వైసీపీ అధినాయకత్వం చేసిన రాజకీయ విన్యాసం మూలంగానే ఈ పరిస్థితి అని అంటున్నారు. జగన్ అధినేతగా సరైన జడ్జిమెంట్ తో నిర్ణయాలు తీసుకోలేకపోయారు అని కూడా అంటున్నారు.

## విజయసాయిరెడ్డి

సాధ్య సాధ్యాలపై అధ్యయనం చేయడానికి ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ సిఫాసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీ ఇప్పటికే అందజేసిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది కూడా. పూర్తిస్థాయిలో చర్చ అనంతరం ఈ ప్రతిపాదనలను మంత్రివర్గం యధాతథంగా ఆమోదించింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. రేపో మాపో ఈ బిల్లు టేబుల్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. 2027లో ఏ క్షణంలోనైనా వన్ నేషన్- వన్ ఎలక్షన్‌కు వెళ్లే అవకాశాలు లేకపోలేదు ఎన్డీఏ కూటమికి. ఈ పరిణామాల మధ్య ప్రతిపక్షాల ఉమ్మడి సంకీర్ణ కూటమి ఇండియా బ్లాక్కు ఎవరు సారథ్యాన్ని వహించాల్సి ఉంటుందనే విషయంపై చర్చ జరుగుతోంది. దేశవ్యాప్తంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ దీనిపై స్పందిస్తోన్నాయి. కాంగ్రెస్ సారథ్యంలో జమిలి ఎన్నికలను ఎదుర్కొనడానికి సుముఖతను వ్యక్తం చేయట్లేదు లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా కాంగ్రెస్ పార్టీకి అతి తక్కువ సీట్లు రావడం, ఈ ఏడాది జరిగిన రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి ఎన్నికల్లో ఓటమిపాలు కావడం.. ఈ వ్యతిరేకతకు దారితీసినట్టయింది. ఇండియా బ్లాక్‌లోని ప్రధాన పార్టీలేవీ కూడా కాంగ్రెస్ నాయకత్వాన్ని పెద్దగా సమర్థించట్లేదు. ఈ క్రమంలో- తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ పేరు తెర మీదికి వచ్చింది. ఇండియా బ్లాక్ సారధ్య బాధ్యతలను దీదీకి అప్పగించాలనే డిమాండ్ క్రమంగా ఊపందుకుంటోంది. నాయకత్వం ఆమె చేతుల్లోకి వెళ్తేనే మెరుగైన ఫలితాలు వెలువడుతాయనే అభిప్రాయం బలంగా నాటుకుపోయింది. దీనిపై తాజాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినేత, రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి స్పందించారు. దేశ రాజధానిలో పార్లమెంట్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. ఇండియా బ్లాక్‌కు కాంగ్రెస్‌కు బదులుగా మమత బెనర్జీ నాయకత్వాన్ని వహించాలని తేల్చి చెప్పారు.

## వర్మ శిబిరంలో కల్లోలం.. !

గతంలో కిడారి శ్రావణ్‌కుమార్‌కు కూడా.. చంద్రబాబు ఇలానే చోటు కల్పించారు. ఇక, నాగబాబు మంత్రి కావడం ఖాయమన్న సంకేతాలు సీఎం నోటి నుంచే వెలువడడంతో టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వర్మ శిబిరంలో కల్లోలం ప్రారంభమైంది. పిఠాపురం టికెట్‌ను త్యాగం చేసిన వర్మ.. ఈ ఏడాది ఎన్నికల్లో పవన్ కల్యాణ్‌గెలుపు కోసం ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు గుర్తింపు ఉంటుందని.. క్షత్రియ సామాజిక వర్గానికి మంత్రిపదవులు దక్కడం లేదని.. కానీ, తాను అధికారంలోకి వచ్చాక ఈ లోటు తీరుస్తానని.. ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. వర్మ తనకుమంత్రి వర్గంలో చోటు దక్కుతుంద ని ఆశలు పెట్టుకున్నారు. కానీ, దక్కలేదు. పైగా.. ఇప్పుడు తనతో విభేదిస్తారన్న పేరు, ప్రచారం ఉన్న నాగబాబుకు కేబినెట్‌లో చోటు కల్పించడం వర్మకు మరింత ఇబ్బందిగా మారింది. పిఠాపురంలో వర్మకు బ్రేకులు వేస్తున్నారని నాగబాబుపై ఆయన అనుచరులు తరచుగా పోస్టులు పెడుతున్నారు. నిజానికి పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత కూడా.. వర్మకు నియోజకవర్గంలో తిరుగు ఉండదని లెక్కలు వేసుకున్నారు. అయితే.. నాగబాబు మాత్రం.. వర్మ కేంద్రంగా పిఠాపురం రాజకీయాలు సాగకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నారన్న వాదన ఉంది.

## కొత్త చిక్కు ?

వయసున్న యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారని తేలింది. వీరంతా కూడా.. నారా లోకేష్ తమకు ఉద్యోగాలు కల్పిస్తారన్న ఆశతో ఉన్నారని కూడా గుర్తించారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏటా4 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని.. ఎన్నికలకు ముందు నారా లోకేష్ చెప్పుకొచ్చారు. అయితే.. ఈ సంఖ్య రాష్ట్రం మొత్తాన్నీ దృష్టి లో పెట్టుకుని ఆయన చేశారు.కానీ, ఇప్పుడు ఒక్క మంగళగిరిలోనే 70 వేల మంది ఉన్నారని తాజా లెక్కలు తేల్చి చెబుతున్నాయి. బీటెక్‌లు చదివిన మహిళలు కూడా.. ఇంట్లోనే ఉంటున్నారని, వీరికి అవకాశాలు కల్పించాల్సి ఉందని నివేదిక స్పష్టం చేసింది. దీంతో నారా లోకేష్‌కు ఈ సమస్య పెద్ద ఇబ్బందిగానే మారనుంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా.. కనీసంఏడాదిలో అయినా.. వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను చూపిం చాల్సి ఉంది. మరీ ముఖ్యంగా మహిళలకు అవకాశం కల్పించాల్సి ఉంటుంది. అయితే.. దీనిపై టీడీపీ సహా.. నారా లోకేష్ ధీమాగానే ఉన్నారు. అమరావతి పనులు పుంజుకుంటే.. ఎలాంటి ఇబ్బందులూ ఉండవని వారు చెబుతున్నారు. రాజధాని పనులు సాగితే.. ఉపాధికల్పన జరుగుతుందని అంటున్నారు. కాబట్టి మంగళగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేవని చెబుతున్నారు. మరి ఎలా ముందుకు సాగుతారో చూడాలి.

## ఆర్థికభారం

కేంద్రం, రాష్ట్రాలూ ఇరుకునపడ్డాయి. పేద ప్రజలకు ఉచిత రేషన్ ఇచ్చే బదులు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ఇవాళ కేంద్రానికి సూచించింది. ప్రజలకు ఉచిత రేషన్ అందించడం కొనసాగించడం వల్ల ప్రభుత్వాపై ఆర్థిక భారం పడుతుందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది. భారీ స్థాయిలో ఉచిత రేషన్ అందిస్తూ పోతే రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టడానికి రేషన్ కార్డుల జారీని కొనసాగిస్తాయని, ఎందుకంటే ధాన్యాలను అందించే బాధ్యత కేంద్రంపై ఉందని వారికి తెలుసని వ్యాఖ్యానించింది. ఆహార భద్రత చట్టం కింద కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ పై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఉచిత రేషన్ అందించమని రాష్ట్రాలను అడిగితే, వారిలో చాలా మంది ఆర్థిక సంక్షోభాన్ని ఉటంకిస్తూ తాము చేయలేమని చెబుతారని తెలిపింది. అందువల్ల మరింత ఉపాధిని సృష్టించడంపై దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది. కేంద్రం రేషన్ ఇస్తుంటే దాని కోసం కేవలం రాష్ట్రాలు మాత్రమే కార్డుల జారీకి ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందా అని కోర్టు ప్రశ్నించింది. 2013లో తెచ్చిన జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం ప్రస్తుత 80కోట్ల మంది పేదలకు గోధుమలు, బియ్యంతో సహా ఉచిత రేషన్‌ను కేంద్రం పంపిణీ చేస్తోందని, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు.

## రెవిన్యూ సదస్సులు

భూ సమస్యలకు చెక్ పెట్టాలన్నారు ప్రజలకు పారదర్శకమైన పాలనను అందించాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని వీటిలో భాగంగా రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహిం చడం జరుగుతోందన్నా రు.సదస్సుల్లో వచ్చే విజ్ఞా పనలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ చేసిందన్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్య ఉందని గ్రామస్తులు ముక్త కంఠంతో కోరడం జరిగిందని డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికై ముందుగా గ్రామస్తులు ఈ సదస్సులో అర్జీని నమోదు చేసుకోవాలని సూచించారు తదుపరి ప్రభుత్వ స్థల సేకరణ దిశగా చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో రెండు మూడు రోజులు ముందుగా సదస్సులు నిర్వహణ గురించి విస్తృత ప్రచారం గావించడం జరుగు తుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల పరిష్కారానికై ఎటువంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. రైతాంగ సమ స్యలు అధికారుల దృష్టి కి తెచ్చి తగు పరిష్కారం మా ర్గాలు కోరాలన్నారు. మీకోసం అర్జీల మాదిరిగా టోకెన్ జనరేట్ చేయడం జరుగు తుందని టోకెన్ ఆధారంగా సర్వీసు రిక్వెస్ట్ పరిష్కారం అవుతుందన్నారు ప్రజల నుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్య లేనని,ప్రతి ఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టించన్నారు,దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరి ష్కారమే అజెండాగా రెవె న్యూ సరస్సుల నిర్వహిస్తు న్నామని తెలిపారు..రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూయజమానులు తమయొక్క భూసమస్య లను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సదస్సులలో భూమి కొను గోలు, దాన విక్రయం, భాగ పంపి ణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డుల లో పేరు నమోదు చేసుకొను ట కొరకు, పట్టాదారుడు మరణించిన ఎడల వారి వారసుల రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట కొరకు, వారసత్వపు ఆస్తిని భాగ పరిష్కారం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవిన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట కొరకు, రెవిన్యూ రికార్డులలో పట్టాదారు పేరు తప్పులు ఉన్న ఎడల సరి చేసుకొనుటకు, పట్టా భూములు సెక్షన్ 22ఎ నిషేధిత భూముల జాబి తాలో ఉన్నచో వాటిని తొలగించుట కొరకు, సర్వే నెంబరు సబ్ డివిజన్లో తప్పులు ఉన్నచో వాటి సవరణ కొరకు, పట్టా భూ ములు ఇనాం భూమిగా నమోదు అయినచో సవరణ కొరకు, జాయింట్ ఎల్పి ఎం విభజన విస్తీర్ణంలో వ్యత్యా సాలు ఉన్న ఎడల సవరణ కొరకు, గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొల గించుట కొరకు, నీటితీరువా డిమాండు సరిచేసుకొనుటకు చెల్లించుటకు, రెవెన్యూ శాఖకు సంబంధించి జి ఎస్ డబ్ల్యూ ఎస్ లోగల పలు రకాల పౌర సేవలను ఉచి తంగా వినియోగించుకొనుట, తదితర భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలి పారు.ఈ సదస్సులో పరిష్కర ణకు ఆస్కారమున్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరిస్తా రని, క్షేత్రస్థాయి పరిశీలన కూడా వెళ్లి ఫిర్యాదును పరిష్కరించే అవకాశం ఉందన్నారు. జటిలమైన సమస్యలను నిర్దేశత ప్రొసీజర్ ప్రకారం తదుపరి పరిష్కరి స్తారని తెలిపారు.రెవిన్యూ అంశాల మాత్రమే కాకుండా ఇతర అంశాల పైన ప్రజల నుం డి అర్జీలు స్వీకరించి సంబంధిత మండల తాసిల్దార్ వారి ద్వారా ఆయా శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం పంపుతారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, ఆర్డిఓ కే మాధవి, మండల ప్రత్యేక అధికారి డి సి ఓ మురళీకృష్ణ తాసిల్దార్ సుబ్బలక్ష్మి ఎంపీడీవో టీ వెంకటా చార్య, వీఆర్వోలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సారా అమ్మేవారు

# పద్ధతి మార్చుకోండి

**ఇది వైసీపీ పాలనకాదు.. కూటమి ప్రభుత్వం**

**నగరంలో సారా... గంజాయి లేకుండా చేస్తాం**

**గోదావరి గట్టు పాడవున రాత్రిపూట పోలీసు స్పెషల్ డ్రైవ్**

**ఎస్పీకి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: రాజమండ్రి నగరంలో సారా లేకుండా చేసేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) చెప్పారు. మంగళవారం ఎస్పీ నరసింహ కిషోర్ ను కలిసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నగరంలో సారా, గంజాయి పరిస్థితులపై చర్చించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో నగరంలోని 46 రామదాసు పేట లోను సారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఇకపై వారి ఆటలు సాగనివ్వబోమని హెచ్చరించారు. 47వ డివిజన్ పరిధిలోను, ఇతర డివిజన్ల కూడా సారా విక్రయాలు, గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో వైసీపీ నాయకులకు సారా అమ్మే వారి నుంచి ఆదాయం వచ్చేదని అందుకే యధేచ్ఛగా సారా విక్రయాలు జరిగాయని ఆరోపించారు. కాని ఇప్పుడు తమకు సారా అమ్మేవారు ఇచ్చే డబ్బు అవసరం లేదు. ఇలాంటి వారంతా తమ పద్ధతి మార్చుకుని సారా విక్రయాలు ఆపేయాలని హితవు పలికారు. రాజమండ్రి నగరంలో గంజాయి, సారా లేకుండా ప్రశాంత వాతావరణం ఉండేలా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరి గట్టున పి.వి.నరసింహారావు పార్కు నుంచి కోటిలింగాల రేవు వరకు రాత్రిపూట మద్యం, గంజాయి సేవిస్తూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని, తెల్లారేసరికి అపవిత్ర కార్యక్రమాలు చూసి పురోహితులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అందుకే రాత్రి పూట ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేవారి ఆట కట్టించాలని ఎస్పీకి చెప్పామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. దీని కోసం పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపడతారని, ఆధార్ కార్డు లేకుండా ఈ ప్రాంతంలో ఉంటే ఇకపై ఉపేక్షించేది లేదన్నారు. ఇది వైసీపీ పాలన కాదని ఇకనైనా సారా, గంజాయి అమ్మేవారు గ్రహించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. టీడీపీ నాయకులు యిన్నమూరి దీపు, నల్లం శ్రీను, పెంటపాటి సుభాష్, మొకమాటి సత్యనారాయణ, బేసరి చిన్ని, కానేటి ప్రభుదాస్, అజ్జరపు రమేష్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

గౌతమి సూపర్ బజార్ వ్యవహారంపై

# అసత్య ప్రచారం తగదు

**అధికారంలో ఉన్నారు కదా .. సాక్ష్యాధారాలతో నిరూపించాలి**

**లేకుంటే పరువు నష్టం దావా వేస్తా ...**

**లిక్కర్ సిండికేట్ ,ఇసుక దందా, కమీషన్లు, పేకాట క్లబ్ ల భాగోతం అందరికీ తెలిసిందే**

**ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యలను ఖండిస్తూ మాజీ ఎంపీ భరత్ రామ్ ప్రకటన విడుదల**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: గౌతమి సూపర్ బజార్ భూమిని అక్రమంగా అన్యాక్రాంతం చేశారంటూ ఆరోపిస్తున్న ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వ్యాఖ్యల్ని ఖండించిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్. తనపై చేసిన ఆరోపణలు అసత్య ప్రచారంగా ఆయన కొట్టిపారేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గౌతమి సూపర్ బజార్ స్థలం లీజు విషయంలో తాను 5 కోట్ల అవినీతికి పాల్పడ్డానని ఆదిరెడ్డి వాసు చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని ఖండించారు. అసలు ఈ వ్యవహారంలో ఎవరున్నారో నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేసారు. అధికారంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేయడం కాకుండా సాక్ష్యాధారాలతో నిరూపించాలని ఆయన హితవు పలికారు. అధికారమదంతో, భుజాలు చరుచుకుని అసత్య ప్రచారం చేస్తే, చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే కదా ఎలాగైనా మాట్లాడ వచ్చని వాసు అనుకుంటే తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోపణలను సాక్ష్యాధారాలతో నిరూపించాలని, ఒకవేళ అలా నిరూపించకపోతే పరువు నష్టం దావా వేస్తానని భరత్ తెలిపారు. ఏది పడితే అది మాట్లాడ్డం కాకుండా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఆదిరెడ్డి కుటుంబం మాదిరిగా తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని భరత్ పేర్కొంటూ, అప్పట్లో రాజమండ్రి కార్పొరేషన్ ను తన అవినీతికి అడ్డాగా ఆదిరెడ్డి కుటుంబం మార్చుకుని, జలగల్లా పట్టిపీడించారని భరత్ ధ్వజ మెత్తారు. అడ్డగోలు వ్యవహారాలు, అక్రమ సంపాదనతో పేదల పొట్ట కొట్టిన చరిత్ర ఆదిరెడ్డి కుటుంబానికే ఉందని భరత్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. అంతెందుకు ఈవీఎంల మాయాజాలంతో ఎమ్మెల్యేగా గెలిచిన ఆదిరెడ్డి వాసు అధికార గర్వంతో నేషనల్ హైవే పక్కన ఇసుక స్టాక్ పాయింట్ దగ్గర పది కోట్లు విలువ ఇసుకను హాం ఫట్ చేసేసి ఇసుక దందాకు తెరలేపారని భరత్ విమర్శించారు. అలాగే మద్యం దుకాణాలు,బార్ల కేటాయింపుల్లో భారీగా కమీషన్లు తీసుకున్నారని, సిండికేట్లతో కుమ్మక్కై తనవాళ్లకు షాపులు కట్టబెట్టారని, అవన్నీ కప్పి పుచ్చుకోడానికి, నాపై నిరాధారమైన గౌతమి సూపర్ బజార్ విషయాన్ని ఓ బూచిగా చూపిస్తున్నారని ఆయన విమర్శించారు. ఆదిరెడ్డి వాసు ఒకపక్క సెటిల్ మెంట్ ల దందాలు చేస్తూ,మరోపక్క క్వారీ ఏరియా లో పేకాట క్లబ్ లు నిర్వహిస్తూ,ఎదుటివారిపై బురద జల్లడం వింతగా ఉందని ఆయన ఎద్దేవా చేసారు.ఎంపీగా ఐదేళ్లు నీతి నిజాయితీతో అభివృద్ధే ఎజెండాగా పనిచేశానని, అయినప్పటికీ ఓర్వలేక తాను 25శాతం కమిషన్లు తీసుకుంటున్నట్లు అప్పట్లో తప్పుడు ప్రచారం చేస్తూ, బురద జల్లే ప్రయత్నం చేసారని ఆయన గుర్తుచేశారు. నిజానికి ఎమ్మెల్యేగా గెలిచిన మరుక్షణం నుంచే ఆదిరెడ్డి వాసు మున్సిపాల్టీలో అవినీతికి తెరలేపారని భరత్ ఎద్దేవా చేసారు. ఇక మెయిన్ రోడ్డులో వ్యాపారులను బెదిరించి చీటీలు వేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**కోనసీమ ప్రజల చిరకాల స్వప్నం అయిన రైల్వే ప్రాజెక్టు పనులు**

# త్వరితగతిన ప్రారంభించాలని వినతి

**కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని కలిసిన అమలాపురం పార్లమెంటు సభ్యులు హరీష్ బాలయోగి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం పార్లమెంటు సభ్యులు జీఎం హరీష్ బాలయోగి తెలుగుదేశం పార్లమెంటరీ పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు , సహచర ఎంపీలతో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ని కలిసారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో ప్రత్యేకించి డా. బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైల్వే అభివృద్ధి కోసం లేఖ అందించారు. 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన రైల్వే ప్రాజెక్టులలో కోటిపల్లి - నర్సాపూర్ రైల్వే లైన్ ఒకటి అని లేఖలో మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామం నుంచి అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామం వరకు ఫేజ్-1 (255.435 సెంట్లు) భూసేకరణ పూర్తయింది. అదనంగా, రెండవ దశ కింద వంతెనల నిర్మాణానికి 24.10 సెంట్ల భూమిని కూడా సేకరించారు. ఈ పంట తర్వాత సదరు భూమిని కూడా అధికారికంగా రైల్వే శాఖకు అప్పగిస్తామని తెలిపారు. భట్నవిలి గ్రామం అమలాపురం పట్టణానికి అత్యంత సమీపంలో ఉన్నందున, అమలాపురం సహా కోనసీమ మొత్తానికి ప్రయాణం, రవాణా, సరుకు రవాణా, ప్రజల ఆర్థిక ప్రయోజనాల కోసం ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుందని సవివరంగా వివరించారు. కోటిపల్లి నుండి భట్నవిల్లికి అనుసంధానం చేసే ట్రాక్‌ల ఏర్పాటు ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని మంత్రి ని కోరారు. తన తండ్రి దివంగత నేత జీఎంసీ బాలయోగి హయాంలో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు కోనసీమ సహా ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరికగా మిగిలిందని, ఈ రైల్వే ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. దివంగత నేత జిఎంసి బాలయోగి ఎంపిగా, లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో 2000వ దశకం ప్రారంభంలో కాకినాడ టౌన్ - కోటిపల్లి మధ్య రైలుబస్సు నడిచేది. అయితే, ప్రస్తుతం ఇది పని చేయడం లేదు, ట్రాక్ తో పాటు ఇతర అనుబంధ మౌలిక సదుపాయాలు నెమ్మదిగా క్షీణించి పోతున్నాయని, ఈ మార్గంలో రైలుబస్సులను పునఃప్రారంభించడం లేదా క్రమం తప్పకుండా ట్రాక్ తనిఖీలు, నిర్వహణ గురించి ఆలోచించాలని, దీనివలన సమీప భవిష్యత్తులో అమలాపురం, కోనసీమ ప్రాంతం మీదుగా లైన్ పొడిగింపు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచినట్లు అవుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అమలాపురం మున్సిపల్ కాంప్లెక్స్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ పునః ఏర్పాటు. 2001లో మాజీ స్పీకర్ జి . ఎమ్.సి.బాలయోగి కృషి కారణంగా, అమలాపురం మునిసిపాలిటీ కాంప్లెక్స్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయబడి రెండు దశాబ్దాలకు పైగా నిరంతరం అందరికీ అందుబాటులో ఉండి, అమలాపురం ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా నిరూపించబడింది. అయితే గత ప్రభుత్వ హయాంలో నెలవారీ అద్దె పెంపు సమస్య కారణంగా రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను హెడ్ పోస్టాఫీసుకు మార్చారు. ఈ చర్య చాలా మందికి రిజర్వేషన్ కౌంటర్ యొక్క అందుబాటు తగ్గిపోయిందని, దీనివల్ల రైలు టిక్కెట్ల రిజర్వేషన్‌కు సంబంధించి తీవ్రమైన సమస్యలకు దారితీసిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి, అమలాపురం మున్సిపాలిటీ కాంప్లెక్స్‌లో పూర్తి స్థాయిలో పనిచేసే రైల్వే కౌంటర్‌ను ఏర్పాటు చేసేందుకు గౌరవ మంత్రి గారు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ద్వారపూడి రైల్వే స్టేషన్‌లో ఉదయ్, కోణార్క్, జన్మభూమి రైళ్ల హాల్ట్‌ల సంఖ్యను పెంచాలని, దీనివల్ల అమలాపురం నియోజక వర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని మంత్రిని కోరారు.

# వైద్య సేవలలో సరికొత్త ప్రారంభం - ఒక కార్డు, అనేక ప్రయోజనాలు


**మెడికవర్ హాస్పిటల్స్ వారి మెడికవర్డ్ ఫామిలీ కార్డును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**





**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ, "ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు. ఈ ఫ్యామిలీ కార్డు వల్ల మెరుగైన వైద్య సేవలు సామాన్యులకు మరింత చేరువ అవ్వటానికి ఎంతో ఉపయోగపడతాయి. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణను మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఈ ఫామిలీ కార్డు ఒక ముందడుగు అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ ఎం. శుభాకర రావు మాట్లాడుతూ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ - ఇప్పుడు మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డ్ తో సామాన్య ప్రజలతో బంధాన్ని బలోపేతం చేయడానికి మరియు మేము సేవ చేసే ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో , అనుభవజ్ఞులైన డాక్టర్లతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను విస్తరించడానికి మా మార్గం అని అన్నారు. ఇప్పుడు మన 23 మెడికవర్ హాస్పిటల్స్ లో ఓపి కన్సల్టేషన్‌లపై 30% తగ్గింపు, ఓపీడీ పరిశోధనలపై 15% తగ్గింపు, ఐపీ %డ% డే-కేర్ సేవలపై 10% తగ్గింపు (ఫార్మసీ మరియు వినియోగ వస్తువులు మినహా), బీమా మరియు కార్పొరేట్ అడ్మిషన్ల కోసం వైద్యేతర సేవలపై 50% తగ్గింపు, 10 కిమీ లోపు ఉచిత అంబులెన్స్ పికప్ మరియు డ్రాప్, హోమ్‌కేర్ సేవలపై 30% తగ్గింపు (ఫార్మసీ మినహా), ?5000 కంటే ఎక్కువ బిల్లులకు ఫార్మసీపై 20% తగ్గింపు మరియు హెల్త్ చెకప్స్ పై 10% తగ్గింపు పొందవచ్చు. ఈ కార్డ్ గరిష్టంగా నలుగురు కుటుంబ సభ్యులను కవర్ చేస్తుంది మరియు మెడికవర్‌లో ఖర్చు చేసే ప్రతి ?1000కి ఒక్కో పాయింట్‌కి ?1 చొప్పున రీడీమ్ చేసుకోగలిగే ఫ్యామిలీ రివార్డ్‌లను అందిస్తుంది. లబ్ధిదారులు పేరు, వయస్సు, చిరునామా, ఫోన్ నంబర్ మరియు బ్లడ్ గ్రూప్ వంటి వివరాలను అందించడం ద్వారా నమోదు చేసుకోవచ్చు, దీని తర్వాత ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ కార్డ్ వెంటనే వాట్సాప్ ద్వారా జారీ చేయబడుతుంది అనంతరం ఫిజికల్ నమోదు చేయబడిన చిరునామాకు కార్డ్‌లు అందించబడతాయి అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ మార్కెటింగ్ హెడ్ , ఎన్ నాగరాజు మాట్లాడుతూ మెడికవర్డ్ కార్డు తో మీరు ఎక్కడ ఉన్నా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవచ్చు అని తెలిపారు.

# కడియం నర్సరీలలో సందడి చేస్తున్న సీజనల్ మొక్కలు

**సందర్శకులను రా...రమ్మని ఆహ్వానిస్తున్నాయి.. డిసెంబర్, జనవరి నెలలలో వీటిదే హవా**







**కడియం, విశ్వంవాయిస్ న్యూస్ :** క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు మన ఇంట్లో బంధుమిత్రులు సందడి చేయడం అందరికీ తెలిసిందే. అయితే ఈ పండుగలలో అతిదిలుగా మన వాకిట్లోకి ఈ సీజనల్ మొక్కలు కూడా వస్తాయి. శీతాకాలం మంచు బిందువులతో విచ్చుకొనే ఈ అందాల భామలు అందర్నీ విశేషంగా ఆకట్టుకుంటాయి. మనింట్లో ఎన్ని రకాల మొక్కలు ఉన్నా కేవలం శీతాకాలంలో మాత్రమే ఈ ప్రాంతంలో జీవించగలిగే సీజనల్ మొక్కల సందడే వేరు. కొందరు రైతులు వీటిని స్థానికంగానే వేర్లు,దుంపలు, విత్తనాలు ద్వారా ఉత్పత్తి చేసారు. ఈ మొక్కలు ప్రాణం పోసుకుని అందాలు ఆరబోయడానికి ముస్తాబు అవుతున్నాయి. మరికొందరు రైతులు పూణే,బెంగళూరు వంటి ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన పలు రకాల మొక్కలతో నర్సరీలు సందడిగా మారాయి.దేశవ్యాప్త ప్రసిద్ధిగాంచిన కడియం నర్సరీ ల అన్నిటిలోనూ ఈ సీజన్ మొక్కలే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీటిని



విరివిగా కొనుగోలు చేసి కిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి పండుగలు కొత్తదనంతో జరుపుకునేందుకు అనేక మంది తహతహ లాడుతున్నారు.ఇప్పటికే వీటి అమ్మకాలు ఊపందుకున్నాయి.మన ఇంట్లో రోజూ కనిపించే మొక్కల కంటే ఇవి చాలా భిన్నంగా.. అందంగా ఉంటాయి.డిసెంబరు ఆరంభం నుంచి ఈ సీజనల్ మొక్కల సందడి చేస్తాయి.ఫిబ్రవరి ప్రారంభం నుంచి మంచు తగ్గడం మెదలవ్వడంతో ఈ మొక్కలు తనువుచాలిస్తాయి. అందుకనే సందర్శకులు కూడా డిసెంబరు, జనవరి నెలల్లో కడియం నర్సరీలను తిలకించడానికి పెద్ద ఎత్తున వస్తుంటారు.వారిని ఆకట్టుకునే విధంగా నర్సరీ రైతులు కూడా ఈ మొక్కలను ఒక క్రమబద్ధంగా ఉంచి అందర్నీ కనువిందు చేయిస్తారు.ఇప్పుడు ఏ నర్సరీకి వెళ్ళినా రా.. రమ్మని ఇంద్రధనస్సుల మాదిరిగా ఉండే ఈ సీజనల్స్ మొక్కలు ఆహ్వానం పలుకుతున్నాయి. పలు రంగులతో ఉండే బంతి, చామంతిలతో పాటు పిటోనియా, బిగోనియా, వింకారోజ్, దయాంతాస్, జినియా, జర్బరియా, ఫెంటాస్, కొలియన్ కలర్స్, సాల్వియా సిల్వర్ కోకాస్, చైనా పింక్, లింక్ రోజ్, కారోనియా వంటి అనేక రకాల సీజనల్ మొక్కలు కడియం నర్సరీలలో సందడి చేస్తున్నాయి. సందర్శకులు ఈ సీజనల్ మొక్కల అందాలు ఆస్వాదించేందుకు తహతహలాడుతున్నారు. కేవలం వాటి అందాలను చూసి వెళ్లి పోవడమే కాక నచ్చిన మొక్కల ను కొనుగోలు చేసి ఇంటిని అలంకరించు కుంటున్నారు.



## సిద్దార్థ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా స్థాయిలో నిర్వహించిన రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలో విజే తలైన కొత్తపేటలోని శ్రీ సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా ర్థులకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన ఎస్ ఈశ్వర్, పి.చంద్రలకు బహుమతులుగా సైకిల్ లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు కె.రామలక్ష్మి, స్కూల్ కరెస్పాండంట్ వివి.సత్యనారాయణ, గుత్తుల పట్టాభిరామయ్య, కేతా శ్రీను, రెడ్డి శ్రీనివాస్, దండంగి రామారావు, చిట్టూరి శ్రీను, కోటా వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.



## లొల్లలో రెవెన్యూ సదస్సు

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలంలోని లొల్ల గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. తహసీల్దారు ఐ.పి.శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో గ్రామానికి చెందిన పలువురు పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అడంగల్ సవరణలు చేపట్టాలంటూ ఆరు, మ్యుటేషన్స్ కోరుతూ మూడు, ఎక్స్‌టెంట్ వేరియేషన్ రెండు వినతిపత్రాలు వచ్చినట్లు తహసీల్దారు శెట్టి తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ కే ఎన్ దొర సమావేశంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన సుమారు 40 మంది రైతులు పాల్గొన్నారు. ప్రీమియం కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, అగర్వాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



### భూ సమస్యల పరిష్కారానికే

# రెవెన్యూ సదస్సులు

- వీటిని వినియోగించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలి
- ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నేటి నుండి నిర్వహిస్తోంది తమ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగి వేసారి పోయిన ప్రజలకు తమ సమస్యలు పరిష్కారానికి తమ ముంగట గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న సదస్సుల ద్వారా రెవిన్యూ సిబ్బంది నుండి పరిష్కారాలు పొందవచ్చు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీ యం కొన్ని గ్రామాల్లో భూకబ్జాలు, పట్టా పుస్తకాలులో అవకతవ కలతో ప్రజలను కొందరు తీవ్ర ఇబ్బందులను పెట్టారు భూముల ను స్వాధీనం చేసుకున్నారు. స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయి. ప్రజలు ఈ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు గత వైసిపి ప్రభుత్వంలో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయి కబ్జాదారులు రెచ్చిపోయి దురాక్రమణలకు పాల్పడ్డారు. అటువంటి వారి ఆటలు కట్టే విధంగా ఈ రెవిన్యూ సదస్సులను విజయవంతం చేసుకోవాలని కోరుతున్నాం. ఎఫ్ఎంబి,అడంగల్ 22 ఏ జాబితా,నివాస స్థలాలు వంటి వాటిని ఈ సదస్సులో సరి చేసుకోవాలి తమ సమస్యల పరిష్కారం కోసం సరైన రికార్డులతో వచ్చి వినతి పత్రాలు అధికారులకు అందించి పరిష్కరించుకోవాలని కోరుతున్నాం అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి తెలియజేశారు.

# వైభవోపేతంగా జిల్లా కోర్టు ప్రారంభం

### సుమారు 8 మండలాలు,10 పోలీస్‌స్టేషన్ పరిధి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం కోర్టుల ప్రాంగణంలో మంగళవారం వైభవోపేతంగా అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు వర్చువల్‌గా హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ప్రారంభించారు. వర్చువల్ విధానంలో ఆయన మాట్లాడుతూ రామచంద్రపురంలో అదనపు జిల్లా కోర్టు నెలకొల్పడం చాలా సంతోషదాయకమని, కక్షిదారులకు మరింత సౌలభ్యంగా వుంటుందన్నారు. గతంలో కక్షిదారులు 60 కిలోమీటర్లు దూరం కోర్టుకు వెళ్ళవలసి వచ్చేదని ఈ కోర్టు ఏర్పాటుతో ఆ సమస్యకు పరిష్కారం లభించిందని ఆయన అన్నారు.ఎందరో మహానుభావులు అల్లూరి సీతారామరాజు లాంటి స్వాతంత్ర సమర యోధులు చదువుకున్న ప్రాంతం రామచంద్రపురం అని కొనియాడారు ఇక్కడ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన జస్టిస్ జగన్నాథరాజు, జస్టిస్ ఇమ్మంది పాండురంగారావు లు హైకోర్టు జడీలుగా పదోన్నతి పొందారన్నారు.జిల్లా పోర్టుఫోలియో జడ్జి అయినాల జయసూర్య మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు ఈ కోర్టు పునాది వేసిందని తెలిపారు. భవిష్యత్తులో న్యాయవాదులందరూ కక్షిదారులకు న్యాయం చేసి కేసులు త్వరత గతిని పూర్తి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత గంధం మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇక్కడ జిల్లా కోర్టు నెలకొల్పాలని న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి నేటితో తెరపడిందన్నారు. న్యాయవాదులందరూ ఐకమత్యంగా ఉండి న్యాయ సహాయాన్ని అందించాలన్నారు. సుమారు 8 మండలాలు,10 పోలీస్ స్టేషన్ లకి సంబంధించి అనపర్తి ఆలమూరు కోర్టులకు సంబంధించి అపిల్స్ అన్ని ఈ కోర్టులోనే ఇకపై దాఖలు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. తొలుత మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు తో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ కార్యవర్గం సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు స్థానిక న్యాయమూర్తులు ఆమెకు స్వాగతం పలికారు. న్యాయదేవత విగ్రహానికి ఆమె పూల మాలలు వేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్ డిజిటల్ ఇనాగరేషన్ జరిపి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ నాలుగవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం. హరి నారాయణ ఈ కోర్టు నిర్వహించే బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాంశారద, ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి.వి. నాగేశ్వరరావు నాయక్,బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి. మురళీ మోహన్ వెంకటరమణ సాయి ప్రసాద్ వాడ్రేవు ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ,డి ఎస్ ఎస్ శర్మ, సంయుక్త కార్యదర్శి చిన్నం వీరెడ్డి, కోశాధికారి జె.చక్రవర్తి, జూనియర్స్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా పృథ్వి, మహిళా న్యాయవాదుల ప్రతినిధి కె వి సత్యవాణి,సీనియర్ న్యాయవాదులు ఎం. సర్వారాయుడు, పిల్లా సూర్య ప్రకాశరావు, డిపి శాస్త్రి, వి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం, అల్లం గంగరాజు, కోటిపల్లి లోవరాజు, ఆ.ర్వి.జి సుబ్బారావు, పోలిశెట్టి శ్రీనివాస్, వాకలపూడి జయశంకర్, కొండేపూడి భరత్ కుమార్, జూనియర్ సీనియర్ మహిళా న్యాయవాదులు పబ్లిక్ ప్రోసిక్యూటర్లు ఎం.ప్రకాష్,రామ తులసి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం

### కొత్తపేట మండల పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్‌కు హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామం సి డబ్ల్యు ఎస్ గ్రౌండ్ లో జరిగిన మండల పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్ వేడుకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి,సమాధానాలు కలుగజేసిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అందరూ జరుపుకునే క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ అండగా ఉంటామని సత్యానందరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,త్సామా బాబు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు బులితాత,బండారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### కుడుపూడి సత్తిబాబు శెట్టిబలిజ కార్పొరేషన్

## చైర్మన్‌ను సత్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ ఇటీవల నియమితులైన కుడుపూడి సత్తిబాబును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సత్కరించారు. వాడపాలెం గ్రామంలో ఎమ్మెల్యే సత్యానందరావును చైర్మెన్ సత్తిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను దుశ్శాలువా, పూలమాలతో సన్మానించి సత్యానందరావు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నెల 15వ తేదీన రాజమహేంద్రవరంలో చైర్మెన్ సత్తిబాబు ఆధ్వ ర్యంలో జరుగనున్న శెట్టిబలిజ, శ్రీశైన, యాత్ర, ఈడిగ మహాదన్ను సభ కరపత్రాన్ని సత్యానందరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, గుత్తుల పట్టాభి రామయ్య,కేతా శ్రీను, శెట్టిబలిజ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పిఎస్.గిరీష, ఐ.ఏ.ఎస్ వారి ఆదేశానుసారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం 2024 పురస్కరించుకొని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక హరి మనో వికాస కేంద్రం కొంకాపల్లి అమలాపురంలో కల విభిన్న ప్రతిభావంతులు మరియు దివ్యాంగులకు క్రీడా పోటీలు ఈరోజు అనగా 10.12.2024 న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

### లొల్ల ప్రాథమిక ఉన్నత పాఠశాల తనిఖీ చేసిన


## జిల్లా ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ టీమ్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రధానమంత్రి సమగ్ర స్వస్థ యోజన కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టాస్క్‌ఫోర్స్ టీమ్ మంగళవారం మండలంలోని లొల్లలో తనిఖీ చేసింది. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో సచివాలయ పరిధిలోని ఏఎన్ఎంలు బాలికలు, గర్భిణిలు, బాలింతల రక్తశాతం వివరాలను నమోదు చేశారు. మాత, శిశు మరణాలు తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వం లక్ష్యం మేరకు ప్రతి సచివాలయ పరిధిలో ఈ వివరాలను నమోదు చేశారు. ఇప్పటికే ఏఎన్ఎంలు నమోదు చేసిన వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అవసరమైతే తిరిగి రక్త పరీక్షలు చేసి హెమోగ్లోబిన్ శాతాన్ని నిర్ణయించి, తదనుగుణంగా వారికి మందుల సరఫరా లేదా రక్తమార్పిడి చేసే పరిస్థితిని చూసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి ఎన్.రవి తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి వీటిని హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ యాప్‌లో నమోదు చేశారన్నారు. ప్రతి సచివాలయంలో ఉన్న బాలికలు, బాలింతలు, గర్భిణిల రక్తహీనత పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి రమ్య, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ జిల్లా మేనేజరు ఎస్‌టీపీ కష్ణమోహన్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### కౌశల్ క్విజ్ రాష్ట్రస్థాయి

## పోటీ పరీక్షలకు ప్రతిభ కనబరిచిన మాచవరం విద్యార్థులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కౌశల్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు మండలంలోని మాచవరం విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన కౌశల్ క్విజ్ పోటీల్లో 10వ తరగతి విభాగంలో పడాల లోకేశ్వరరెడ్డి, ఒగ్గు కుశ్వంత్‌సాయిలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ప్రైజ్ మనీగా వరుసగా రూ.1,500, రూ.1,000ల నగదు బహుమతిని వారు అందుకోనున్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి కౌశల్-2024 పోటీలకు వీరు హాజరు కానున్నారు. రాష్ట్ర స్థాయి ప్రతిభాన్వేషణ పోటీలకు ఈ విద్యార్థులు హాజరు కానున్నట్లు పాఠశాల హెచ్‌ఎం జి.సుబ్రహ్మణ్యం సోమవారం విలేకరులకు తెలిపారు. కౌశల్ క్విజ్ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఎంఈవోలు పి.రామలక్ష్మణ మూర్తి, వై.సూర్యనారాయణ, సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, ఉప సర్పంచ్ పడాల వసంత్ కుమార్‌రెడ్డి తదితరులు ఎంపికైన విద్యార్థులను వారిని తీర్చిదిద్దిన హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులను అభినందించారు.

## గుంటూర్లో జరిగే మాలల మహా సభకు వేలాదిగా తరలి రావాలి

### ఇసుకుపట్ల రఘుబాబు పిలుపు



**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** గుంటూర్లో డిసెంబర్ 15వ తారీఖున జరిగే మాలల మహా సభకు రాజోలు నియోజకవర్గం నుండి మాలలు వేలాదిగా తరలిరావాలని దళిత ఐక్య వేదిక కన్వీనర్ ఇసుకుపట్ల రఘుబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమ్మేళనం సభ రాజోలు జేఏసీ అధ్యక్షు లు మట్టా సురేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇసుకుపట్ల రఘు బాబు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణను రాష్ట్రవ్యాప్తంగా నున్న మాలలు వ్యతిరేకిస్తున్నారన్నారు.ఈ కార్య క్రమంలో నాలుగు మండలాల జేఏసీ అధ్యక్షులు చింతా రాజబాబు, వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు, అధ్యక్షులు విప్పర్తి సాయిబాబు, బొంతు మణి రాజు, చింతలపల్లి ఎస్సీ సంఘ అధ్యక్షులు గెడ్డం సత్యనారాయణ, డొల్లా జాన్ మార్టిన్, సర్పంచులు నక్కా రామారావు,గెడ్డం తులసీ భాస్కర్,రేవు జ్యోతి,చొప్పల గుణనాద్,సరేళ్ళ విజయప్రసాద్, దేవా రాజేంద్రప్రసాద్, మండలాల జేఏసీ అధ్యక్షులు తాడి సహదేవ్,తోటే రాజేష్,మట్టా సత్తిబాబు, నల్లి శ్రీనివాస్, గెడ్డం ఫిలిప్ రాజు, నల్లి శివకుమార్, చిలకపాటి శ్రీధర్, నల్లి శ్రీనివాస్, రాపాక మహేష్, మందపాటి మధు, నీతిపూడి సత్యనారాయణ, కొల్లాబత్తుల సతీష్, చింతా మధుకుమార్, మెడబల శేఖర్, బత్తుల నారాయణ రావు, రావి రాజారావు, జై భీమ్ సంక్షే మ సంఘం యూత్ బత్తుల రాజేష్ బత్తుల ప్రదీప్ బత్తుల రాజు పెయ్యిల నాని, గెడ్డం సురేష్ బాబు, రేవు తిరుపతి రావు, జిల్లెళ్ళ వినోద్,మంగం సాయికుమారి, మానుకొండ లత తదితరులు పాల్గొన్నారు.

# సమస్య మీది పరిష్కరించే బాధ్యత మాది

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ.డిసెంబర్ 10 అఖిల భారత మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విజయవాడ రామవరపాడు సర్కిల్ సమీపంలో ఉన్న హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ ఆఫీసులో డాక్టర్ జ్ఞాన సుందరి ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞాన సుందరి మాట్లాడుతూ సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘనకు గురి అవుతున్న వారిని తన వంతు బాధ్యతతో తన టీమ్ తో కలిసి సమాజంలో మరింత మంది ఆడపడుచులకు కానీ ప్రభుత్వ అధికారులు ఆఫీసులో గురి అవుతున్నటువంటి నిరుపేదలకు గాని మా హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ టీమ్ అంతా కలిసి వారికి అందుబాటులో ఉండి సేవలందించేందుకు మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ కోఆర్డినేటర్ పిన్ని సాంబశివరావు మాట్లాడుతూ సమాజంలో ఎవరైనా మానవ హక్కుల ఉల్లంఘనకు గురైతే హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ టీం దృష్టికి తీసుకువస్తే మా టీం సభ్యులందరూ అందుబాటులో ఉండి సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని సమస్య మీది పరిష్కరించే బాధ్యత మాది అని ఆయన అన్నారు.హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ వైస్ చైర్మన్ యన్నం సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యాలయాలలో చాలా చోట్ల పేద నిరుపేద ప్రజలు తమ తమ హక్కులను కాపాడుకోలేకపోవడం చాలా దురదృష్టకరమైన విషయమని, అలాంటి వారి పక్షాన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ జ్ఞాన సుందరి ఆధ్వర్యంలో మేమంతా పనిచేసి ఇలాంటి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ చైర్మన్ రాజు,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎండి పైమూన్, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ మహిళ అధ్యక్షురాలు ఎండి.రహిమ,ఆంధ్ర ప్రదేశ్ మహిళా స్టేట్ చైర్మన్ బి.గీత,ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి,హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ జి.దుర్గా మరియు కమిటీ ఏపీ స్టేట్ సోషల్ మీడియా అధ్యక్షులు కారుమూరి హనోక్ ,మోపిదేవి శ్రీనివాసరావు,బొర్రా మనోహర్,ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




### కూనవరం రుద్రంకోట గ్రామాల
## పడవ రేవు (ఫెర్రీ) ధరల పట్టిక
### కూనవరం గ్రామపంచాయతీ

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతా రామరాజు జిల్లా కూనవరం మండలం కేంద్రంలోని కూనవరం గ్రామం గోదావరి నది దగ్గర ఉన్న పడవ రేవులో కూనవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ధరల పట్టిక ఫ్లెక్సీని పెట్టారు. గ్రామపంచాయతీ ఈవో సురేష్ ఈ ధరల పట్టికలో ఉన్న ధరలు ప్రకారంగా ప్రయాణికులు పడవ రేవు నిర్వాహకులకు చెల్లించవలసిందిగా తెలియజేశారు.



## నాటు సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండల పరిధిలోని రమణయ్యపేట గ్రామపంచాయతీ పరిధి కొత్తూరు గ్రామానికి చెందిన పోలవరపు శ్రీను(41) సంవత్సరాల వయసు గల వ్యక్తి గ్రామంలో నాటు సారాయి అమ్ముతున్న సమాచారంతో కాకినాడ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ ఎం వి వి బి కుమార్ తన సిబ్బందితో కలిసి సారాయి అమ్ముతున్న వ్యక్తిని ఐదు లీటర్ల సారాతో పట్టుకున్నారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు , ఈ దాడులలో కాకినాడ రూరల్ ఎక్సైజ్ ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నట్లు కాకినాడ సిఐ కె రామ్మోహన్ రావు మీడియాకు తెలిపారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
బుధవారం 11/డిసెంబర్/2024
www.viswamvoice.com






### నిందితులకు
## 14 రోజుల పాటు రిమాండ్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్డి పిఓ శ్రీహరి రాజు, సిఐ వైఆర్కె ఆధ్వర్యంలో సారా తయారీ, రవాణా మీద నిఘా పెంచడం జరిగింది. దానిపై గండేపల్లి మండలం కే.గోపాలపురం గ్రామ శివారులో కేగోపాల పురంనకు చెందిన జి. రాజు అనే వ్యక్తిని సారా బట్టి కాయుతుండగా అతనిని అరెస్ట్ సేసి అతని వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని 100 ఎఫ్జె వాస్ను ధ్వంసం చేసి కేసు నమోదు చేసిన గండేపల్లి పోలీసులు. గండేపల్లి ఎస్సై శివ నాగబాబు మరియు ఆయన సిబ్బంది రైడ్ చేసి పెట్టుకోవడం జరిగింది. కోర్ట్లో ముద్దాయిని ప్రవేశపెట్టగా అతనికి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. నిందితున్ని పెద్దాపురం తరలించారు.



### రాష్ట్రస్థాయి కౌశల్ 2024కు
## నలుగురు విద్యార్థుల ఎంపిక



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కౌశల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ / జిల్లా పరిషత్ పాఠశాలలను కలుపుకుని చేసే సైన్స్ టాలెంట్ టెస్ట్ కౌశల్ 2024 ను భారతీయ విజ్ఞాన మండలి నిర్వహిస్తోంది. కౌశల్ -2018 కి ఆంధ్ర ప్రదేశ్ నలు మూలల విద్యార్థుల నుండి భారీ స్పందన లభించింది. విద్యార్థుల ఆసక్తి, సైంటిఫిక్ టెంపోను దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం కూడా ఈ సైన్స్ ఉద్యమాన్ని చేపట్టాలని భారతీయ విజ్ఞాన మండలి నిర్ణయించింది. కౌశల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆప్కాస్ట్ సహకారంతో ఆంధ్రప్రదేశ్లోని ప్రభుత్వ నిర్వహణ పాఠశాలల విద్యార్థుల కోసం 2018లో రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీ ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైన్స్ రంగంలో అన్వేషించడానికి, నేర్చు కోవడానికి,మ పోటీ పడేందుకు కౌశల్ ఒక ప్రత్యేక వేదిక. ఈ వేదికలో పాల్గొనేందుకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల (ఎపి.మోడల్ స్కూలు) నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. కాకినాడ జిల్లా స్థాయిలో క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో ఇద్దరు, ద్వితీయ స్థానంలో మరో ఇద్దరు ఎంపికయ్యారు. ఈ విజేతలైన సైపిరెడ్డి స్వాతి, ఈదలాడ దేవకి, చిట్టేటి కరుణ ప్రసాద్, యెద్దు బాల మురళి రాష్ట్ర స్థాయి కౌశల్ 2024 పరీక్షకు ఎంపిక అయ్యారు. కాకినాడ జిల్లా నుంచి మొత్తం 240 స్కూల్ నుంచి కౌశల్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొనారు. ఈ క్రమంలో స్కూల్ స్థాయిలో జరిగిన కౌశల్ క్విజ్ పోటీల్లో ఆదర్శ పాఠశాల నుంచి 8, 9, 10 తరగతుల నుంచి ఒక్కొక్క తరగతి నుంచి ఐదుగురు విద్యార్థులు చొప్పున మొత్తం 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ 15 మందిలో 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. తిరిగి ఈ 12 మంది నుంచి రాష్ట్ర స్థాయికి నలుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. మోడల్ స్కూల్ నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థుల్లో పదవ తరగతి నుంచి ప్రథమ స్థానంలో సిహెచ్.కరుణ ప్రసాద్, ద్వితీయ స్థానంలో వై.బాలమురళి, తొమ్మిదవ తరగతి నుంచి ప్రథమ స్థానంలో ఎస్.స్వాతి, ద్వితీయ స్థానంలో ఈదరాడ దేవకి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. కౌశల్ క్విజ్ పోటీలకు ఏపీ మోడల్ స్కూల్ శంఖవరం ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి పర్యవేక్షణలో కె.ప్రజ్ఞ సమన్వయకర్తగా వ్యవహరించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను స్కూల్ కమిటీ చైర్మన్ జి.లక్ష్మీజ్యోతి, శంఖవరం మండలం ఎంఈఓ1 ఎస్వీ.రమణ, ఎంఈఓ 2 పి.గోవిండ్, శంఖవరం గ్రామ పెద్దలు పర్వత సురేష్, స్కూల్ ప్రిన్సిపాల్ కె కృష్ణవేణి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందనలు తెలిపారు.

### మెయిన్‌రోడ్ పెద్దమసీదు వద్ద
## జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు

**- పౌరసంక్షేమ సంఘం వినతిపై సిఎం కార్యాలయ స్పందన. - పరిశీలించిన కార్పోరేషన్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ మెయిన్ రోడ్ లోని (జామియా) పెద్ద మసీదులో ప్రార్ధనల కోసం వెళ్లే వారు గంజాం వారి వీధి జంక్షన్ వద్ద రోడ్డు దాటే సమయంలో ట్రాఫిక్ అసౌకర్యాలు ప్రమాదాలు జరుగుతున్నందున జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. గత అక్టోబర్లో సిఎం కార్యాలయానికి పంపిన 2 అంశాల లేఖపై జవాబుగా జిల్లా ఎస్పి నుండి కార్పోరేషన్ అధికారులు దృష్టికి రాగా కమీషనర్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం కార్పోరేషన్ ఎఇ దేవీ లలిత ప్రత్యక్ష పరిశీలన నిర్వహించారు. పెద్ద మసీదు వద్ద జీబ్రా క్రాసింగ్ అవసరాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ ప్రతిరోజూ మసీదు లో ప్రార్ధనల కోసం వచ్చే సీనియర్ సిటిజన్స్ పిల్లలు మెయిన్ రోడ్ రద్దీ ట్రాఫిక్ నుండి రావడం వెళ్ళడం ప్రమాదకరంగా వున్నందున జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు గుర్తించి ట్రాఫిక్ సౌకర్యం కల్పించాలని సి ఎం కార్యాలయానికి వ్రాసిన లేఖలో పేర్కొన్న విషయాన్ని తెలియ జేసారు. ఈ మేరకు నగర డి ఎస్ పి రఘువీర్ విష్ణుతేజ్ ను కలిసి కోరగా ప్రజల కు మేలు చేసే రెండు అంశాలు తప్పకుండా అమలు చేయించే ప్రయత్నం చేస్తామని తెలిపారన్నారు. సంక్రాంతి పండుగల సందర్భంగా వివేకా నంద పార్కు జవహర్ వీధి గేటు ప్రవేశ మార్గం పునరుద్దరణ చేయించాలని కోరారు.

## ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి

**- వైసీపీ సమీక్షా సమావేశంలో నేతల డిమాండ్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల తర్వాత ఘోరంగా ఓటమి పాలైన వైసీపీ మొట్ట మొదటిసారిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వేదికగా మంగళ వారం కాకినాడ సూర్య కళామందిరరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఈ సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పెట్టుకోవాలని లేకుంటే తమ నాయకుడు జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 13వ రైతులకు ఇచ్చిన హామీగా వారి ఖాతాలోకి 20వేల రూపాయలు జమ చేస్తానని చెప్పి అమలు చేయకపోవడంపై కాకినాడలోని జిల్లా పరిషత్ కూడా నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్కి వినతిపత్రం అందిస్తామన్నారు. ఈ ధర్నాకి జిల్లా వ్యాప్తంగా వైసీపీ నాయకులు, రైతులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం కరెంట్ బిల్లు పెంచమని అవసరమైతే తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి ఆరు నెలలు పూర్తికాకముందే ప్రజలపై కరెంటు బిల్లు రూపంలో దోచుకోవడం మొదలుపెట్టారన్నారు. ఈ కరెంట్ బిల్లులు తగ్గించకపోతే ఈ నెల 27న దీనిపై పోరాటం చేస్తామని దీనితోపాటు వచ్చేనెల మూడో తేదీన ఫీజు రియంబర్స్మెంట్పై కూడా ప్రజల మద్దతుతో ప్రతి జిల్లా కలెక్టరేట్ల వద్ద తమ పార్టీ కార్యకర్తలతో ఆందోళనలు చేపడతామని బొత్స అనడంతో స్టేజి ముందున్న వైసీపీ కార్యకర్తలు అసహనాన్ని లోటై అధికారంలో ఉన్నప్పుడు అసలు గుర్తుకు రాలేదా అని బొత్సను నిలదీశారు. అయితే వారందరినీ కన్నబాబు సముదాయించి సభను ముందుకు తీసుకెళ్లారు.

ఈ సమీక్ష సమావేశానికి ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మ ఇజ్రాయిల్, పి అనంత ఉదయ భాస్కర్, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణు గోపాల్, ముద్రగడ్డ పద్మనాభం రెడ్డి, వంగ గీత, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు, గొల్లపల్లి సూర్యారావు, పాముల రాజేశ్వరి, జ్యోతుల చంటిబాబు, గూడూరి శ్రీనివాస్, చింతా అనురాధ, యనమల కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు దివంగత సీఎం వైఎస్ విగ్రహం పూలమాలు వేసి నివాళులర్పించారు.

### బాలికా మహిళా
## సమ సమాజ స్థాపనకు కృషి చేద్దాం

**- జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సిహెచ్.వెంకటరావు పిలుపు**
**- రౌతులపూడిలో కిశోరి వికాసం శిక్షకులకు శిక్షణ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత దేశంలో బాల, బాలికలు, మహిళల సర్వోన్నత సర్వతోముఖాభివృద్ధి, వికాసం, మహిళల సంపూర్ణ విద్య, సంపూర్ణ హక్కుల సాధన, జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, గృహ హింస, సామాజిక పీడన లేని సమ సమాజ స్థాపన కోసం మనం అందరం కృషి చేయాలని కాకినాడ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సిహెచ్.వెంకటరావు పిలుపును ఇచ్చారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాల నిషేధ నియమాలు 2023, కోశోరి వికాసం అంశాలపై యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ - యునిసెఫ్) మార్గదర్శకాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి శిక్షకులకు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడిలో మండలంలోని పంచాయితీ, సచివాలయాల కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామాల మహిళా శక్తి సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలకు రౌతులపూడిలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శంఖవరం ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ నేతృత్వంలో సి.డి.పి.ఓ. తేపర్తి దేవీ రత్న పద్మావతి అధ్యక్షతన ఈ శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర రావు, రౌతులపూడి మండల ఇంఛార్జి ఈవోపీఆర్డీ చెన్నమశెట్టి శ్రీరామ చంద్రమూర్తి, రౌతులపూడి ఐసిడిఎస్ గ్రేడ్ 1 సూపర్వైజర్ పి.జానకిలక్ష్మి, కత్తిపూడి సెక్టార్ సూపర్వైజర్ బి.వెంకట రజని, పలువురు అధికారులు పాల్గొన్నారు.

### సహజ వనరులను దోచేస్తున్న అదానీని
## వెంటనే అరెస్ట్ చేయాలని కాకినాడలో సీపీఐ నిరసన

**- ఆదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి**
**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు మంగళ వారము ఉదయం స్థానిక భానుగుడి కూడలిలో నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకముందు మదర్ థెరిస్సా సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆదాని గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాల అశ్రిత పక్షపాత ధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్ లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చించాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహరించుకోవాలన్నారు.అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్టిక్ కోర్టులో అదానిపై అవినీతి కేసు నమోదు అయిందన్నారు.విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ నాలుగు రాష్ట్రాలలో దాదాపు రూ.2100 కోట్ల ముడు పులు ఇచ్చినట్టు ఆరోపణలున్నా యన్నారు. అత్యధిక భాగం రూ.1750కోట్ల ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వం హయాంలో ముడుపులుగా ముట్ట చెప్పినట్లు తెలుస్తుందిని అన్నారు దీని ఫలితంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రజలపై రూ.1,10 కోట్ల మేర విద్యుత్ చార్జీల భారం పడుతుందని తెలిపారు.ఈ అంశం పై భవిష్యత్ లో మరెన్ని ఉద్యమాలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, ఏ ఐ వై ఎఫ్ నాయకులు సూరిబాబు వెంకట్, మహిళా సమాఖ్య నాయకురాలు కుమారి తదితర మహిళాలు పాల్గొన్నారు..

## హౌస్ బ్రేకింగ్‌లకు పాల్పడే ముద్దాయిల అరెస్టు

**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్ జిల్లా హౌస్ బ్రేకింగ్‌లకు పాల్పడే 04 ముద్దాయిలను అరెస్టు చేసిన గనపవరం పోలీసు సిబ్బంధి 70,00,000/ విలువ గల బంగారం, వెండి వస్తువులు మరియు 63,000 క్యాష్ స్వాధీనం ఎ1 కట్రేడ్డి మణికంఠ సాయి శ్రీనివాస్, తండ్రి భవాని శంకర్, వయసు 23 సం, కులము కాపు, రామాలయం వీది, పెద్దకాపవరం గ్రామం, ఆకివీడు మండలము. ఎ2 యార్లపాటి మౌని సన్నీ అనే సన్నీ, తండ్రి దావీదు, 23 సంవత్సరాలు, కులం క్రిస్టియన్, పెద్ద పేట, పెదకాపురం గ్రామం, ఆకివీడు మండలం, ఎ3 పేడ్డ హేమ కుమార్ ఏ హేమంత్, నా/శీ జగన్ మోహన్, 21 సం.ం.లు, కులం కాళింగి, పెదకాపురం గ్రామం, ఆకివీడు మండలం, ఎ4 పెద్దిరెడ్డి రత్నశేఖరు, తండ్రి మురళి, వయసు 20 సంవత్సరాలు, కులం కాపు, రామాలయం వీధి, పెదకాపురం గ్రామం, ఆకివీడు మండలం అనువార్లను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 700 గ్రాముల బంగారపు వస్తువులు, ఏడు కేజీలు వెండి వస్తువులు మరియు 63 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వాటి మొత్తం విలువ 70,00,000/- రూపాయలు కలిగి ఉన్నవి. ముద్దాయిలు ఏలూరు జిల్లాలో గణపవరం మరియు భీమడోలు పశ్చిమ గోదావరి జిల్లాలో ఉండి, ఆకివీడు పోలీస్ స్టేషన్ పరిధిలలో 10 కేసులలో నేరాలు చేసినారు. ఏలూరు త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమ్మకముగా ఇంట్లో పని చేసే ఇంటిలో దఫాదఫాలగా దొంగ తనానికి పాల్పడిన చింత అనిత వెంకట్ లక్ష్మి అనిత భర్త శ్యామ్‌కుమార్ 45 సంవత్సరంలో కాపు సత్రం పాడు ఆమె పని చేసే ఇంటిలో 302.50 బంగారపు వస్తువులను వాటి యొక్క విలువ 18,73,500 ఆమె వద్ద నుండి స్వాధీనం చేసుకొన్న ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పై రెండు కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిడమర్రు ఇన్స్పెక్టర్ ఎం సుభాష్ ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ వి కోటేశ్వరరావు, భీమడోలు యూ జే విల్సన్, భీమడోలు ఎస్ఐ సుధాకర్ గణపవరం ఎస్సై మణికుమార్ చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్, నిదాద్రుము ఎన్ వీర ప్రాసద్ ఏలూరు త్రీ టౌన్



ఎస్ఐ రాంబాబు మొత్తం బంగారం 01 కేజీకి పైగా, 7 కేజీల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు మొత్తం వాటి యొక్క విలువ 88,73,500 రూపాయలు మరియు 63000 క్యాష్ స్వాధీనం చేసుకున్నారు.



## బత్తులకు ధనుర్మాస ఆహ్వానపత్రాన్ని అందజేసిన రంగరాజ బట్టర్



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ ధనుర్మాస ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మంగళవారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి ధనుర్మాసం సందర్భంగా ఆలయం నిర్వహించే ముక్కోటి ఉత్తర ద్వారా దర్శనం, భోగి రోజున శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవం విశేష కార్యక్రమాలను వివరించారు. అనంతరం బత్తులను ఆశీర్వదిస్తూ సాలువ వేసి సత్కరిస్తూ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి చంటి బాబు, జనసేన పార్టీ మండల గౌరవ అధ్యక్షులు బద్దిరెడ్డి దొర తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



**- తాసిల్దార్ సుస్వాగతం**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలంలో డిసెంబర్ 12వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ సుస్వాగతం తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలో దోసకాయలపల్లి, కోటి, ఎన్ అగ్రహారం గ్రామాల్లో ముందుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. 12వ తేదీ నుండి జనవరి 8 వరకు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని "భూ సంబంధిత సమస్యలు' రెవెన్యూ గ్రామ సదస్సులు ద్వారా పరిష్కరించబతాయన్నారు. రైతులు తమ భూములకు సంబంధించి ఏ సమస్య ఉన్న రాతపూర్వక ఫిర్యాదు తెలియజేసి పరిష్కరించుకోవడానికి చక్కటి వేదిక అన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ 2 వ రోజు సమ్మె కొనసాగింపు



- రాజమండ్రిలో ఉద్యోగుల నిరసన ప్రదర్శన
- కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా
- జీతాలు వెంటనే పెంచాలి
- టెక్నికల్ వర్కర్లకు రూ 29,200 లు, నాన్ టెక్నికల్ వర్కర్లకు రూ. 24,500 చెల్లించాలి
- ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్లకు అందించాలి
- ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసుబాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి యేషయా రాజు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తక్కువ జీతాలతో ఇంకెంత కాలం బతకాలి..వెంటనే తమకు జీతాలు పెంచాలని, దీర్ఘకాలికంగా ఉన్న తమ డిమాండ్లు,సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్ల సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ రాష్ట్ర వైస్ ఉపాధ్యక్షుడు సోమాదుల ఏసుబాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బుంగా యేషయా రాజు తెలిపారు.మంగళవారం 2వ రోజు ఉదయం నగరంలో ఇంజనీరింగ్ వర్కర్ల ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏసుబాబు,యేషయ రాజు మాట్లాడుతూ గత 25 సం ల నుండి ఇంజనీరింగ్ కార్మికులు రాష్ట్రంలో చాలా దుర్లభమైన జీవితాన్ని గరుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం వేతనం చెల్లించకపోవడం వల్ల బ్రతుకు భారంగా మారిందని అన్నారు. ప్రస్తుతం జీతం రూ. 15000 లు అయితే చేతికి వచ్చేది మాత్రం రూ 13,037 వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటి అద్దెలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి.పిల్లల పైచదువులకు ఫీజులు కట్టాలి.ఈ జీతంతో ఎలా బతకాలని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీవితాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ టెక్నికల్ వర్కర్లకు రూ 29,200 లు నాన్ టెక్నికల్ వర్కర్లకు రూ. 24,500 లు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.15 సంవత్సరాలకు పై బడిన కార్మికులను క్రమంబద్ధీ కరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న 53 ఆదివారాలు, 17 దేశ, జాతీయ, రాష్ట్ర పండుగ సెలవు దినాలైన మొత్తం 72 రోజులు కలిపి సంవత్సరం లో ఉన్న 365 రోజులు నిత్యం పరిశుభ్రమైన నీటిని అందిస్తున్న తమకు రాష్ట్ర ప్రజల ఆరోగ్య జీవితాలను కాపాడుతున్న కార్మికులకు 72 రోజులు సెలవులు గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదా వేతనది నాలుగానైనా ప్రకటించాలని కోరారు. విధినిర్వహణ లో మృతి చెందిన కార్మికునికి రూ.10 లక్షలు, వారి కుటుంబం లో ఒకరిక ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అంగవైకల్యం పొందిన వారికి రూ. 5లక్షలు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వా లని డిమాండ్ చేశారు. శరీరం సహకరించని వారికి లేదా దీర్ఘ కాలిక



వ్యాధులకు గురైన వారికి ప్రభుత్వం తరపున వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యశాతన్ని నిర్ణయించి వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. నగరపంచాయతీలలో పురపాలక సంఘాలలో నగరపాలక సంస్థలలో పనిచేస్తున్నా కార్మికులకు అక్కడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా జీతాలు చెల్లించాలని కోరారు. సీనియారిటీ ప్రాదిపదికన జీతాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులు కాబట్టి, సంక్షేమపథకాలు అమలు చెయ్యాలని అలాగే హెచ్. ఆర్. పాలసీ అమలు చేయాలని సూచించారు. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెకు దిగి ఇంజనీరింగ్ విభాగానికి కు సంబంధించి ఉన్న నీటి సరఫరా, వీధిదీపాలను ఆపి వేస్తామని హెచ్చరించారు. తరువాత జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. దీనిపై సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు వినతిపత్రం అందచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కోటాని ముకుంద రామ్,జి నరసింహ మూర్తి, అధ్యక్షుడు సిరికి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పాలిక బాల భవాని కుమార్, ఉపాధ్యక్షుడు మందనక్క సాయి, కోశాధికారి బొక్కా శ్రీను,ముఖ్య సలహాదారులు వాక రవీంద్ర,గల్లి గణేష్,కొమ్ముబోయిన ఎల్లరామ్,లేవూరి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ పాసింజర్ ఆటో యూనియన్ అధ్యక్షునిగా పెంటకోట

**- ఉపాధ్యక్షుడిగా తొర్ర**



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ పాసింజర్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా పెంటకోట బాలాజీ 131 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. మంగళవారం కోరుకొండ దేవుని కోనేరు వద్ద ఆటో యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం కాకపోవడంతో పెంట కోట బాలాజీ, లోవ ప్రసాద్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దీంతో ఎన్నికలు అనివార్యం కాగా ఎన్నికల అధికారులుగా ముగ్గురు రిటైర్డ్ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది సహకారంతో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వ హించారు. యూనియన్ సభ్యులు 500 మంది గాను 355 మంది తమ ఓటు హక్కును వినియో గించుకోగా లోవ ప్రసాద్ కు 112 ఓట్లు పెంటకోట బాలాజీకి 243 పోలయ్యాయి. 113 ఓట్ల మెజార్టీతో బాలాజీ విజయం సాధించారు. ఉపాధ్యక్షునిగా తర్ర త్రిమూర్తులు, సెక్రటరీ టి రాజారత్నం, ట్రెజరర్ ఎల్లపు అప్పలరాజు ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కార్యవర్గం ఆటో ర్యాలీ నిర్వహిస్తూ ఊరేగింపుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కి విచ్చేసి, బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్ర మంలో మాజీ అధ్యక్షులు గండి రమేష్, పి సుందరం, గంధం వీరన్న, ఎల్లపు బాబి, పి వెంకటేష్ పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మానవ హక్కుల ఉల్లంఘన

- పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలి
- ఆదివాసీ మహాసభ తరపున డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని చట్టాలను, కోర్టు తీర్పులను సక్రమంగా అమలు చేయకుండా అడుగడుగునా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నాయని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ ఆందోళన వ్యక్తం చేసారు. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా పోలవరం నిర్వాసితుల హక్కులు మానవ హక్కులేనని ఆదివాసీ మహాసభ తరపున నినదిస్తున్నట్టు తెలిపారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావనహక్కుల ఉల్లంఘనలో ప్రభుత్వాలే మొదటి స్థానంలో ఉన్నాయని ఆరోపించారు. తాము చేసిన చట్టాలను, ఇచ్చిన ఉత్తర్వులను అవే ప్రభుత్వాలు అమలు చేయకపోవడం మావనహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 17368,17705, 18020, 19067, 19717, 27095 ఆఫ్ 2005, 2007లో ఇచ్చిన ఆదేశాల మేరకు పోలవరం ముంపు గ్రామాల్కైన 276 గ్రామాలను ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలించేవరకు నీరు నిల్వచేసే విధంగా కాఫం డ్యాం నిర్మాణం చేపట్టకూడదన్నారు.. అదే విధంగా 2014 జనవరి 1 నుండి అమలులోకి వచ్చిన కొత్త భూసేకరణ చట్ట ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులకు 6 నెలల ముందే నిర్వా సితులను ఖాళీ చేయించి ఆర్ అండ్ ఆర్ కాలనీలకు పంపించాలి. అయితే 2016లో అప్పటి ప్రభుత్వం కోర్టు ఆదేశాలను, చట్టాలను ఉల్లంఘించి కాఫర్ డ్యామ్ నిర్మాణం చేపట్టిందని, దీని ఫలితంగా 2 దశలో వున్న దేవీపట్నంతో పాటు పలు గ్రామాలు మొదటి దశలోనే మునిగిపోయాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చట్ట ప్రకారం వ్యవహరించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరంపై మరో శ్వేతపత్రం విడుదల చేసి కేంద్రం ఇస్తున్న 12 వేల 517 కోట్లలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌కు,భూ సేకరణకు చేసే కేటాయింపులను ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈనెల 10 నుంచి జనవరి 3న రాజ్యాంగసభ సభ్యులు జ్కెపాల్ సింగ్ ముండా జయంతి వరకు ముంపు మండలాల్లో ఆదివాసీ మహాసభ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. జేఏసీ సభ్యుడు చెల్లం శేఖర్, సంతోష కుమారి మాట్లాడారు. సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు గడుతూరి చిన్నారావు, అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల అబ్బాయి రెడ్డి, జక్కల పాండవులు, మద్దిపాటి సతీష్, పోశమ్మ, సోడే పుష్ప, వేమగిరి వెంకటేశ్వరరావు, గుంటి బుజ్జి, ఏలూరు జిల్లా నుంచి పూనెం విష్ణు,మిడియం వెంకటేష్, తాళ్లూరి భవానీ తదితరులు పాల్గొన్నారు.

# పాలసీదారులకు, ఏజెంట్లకు నష్టం చేస్తున్న యాజమాన్యం

**- రాజమండ్రి డివిజనల్ కౌన్సిల్ (లియాఫి) ఆధ్వర్యంలో జీవిత బీమా ఏజంట్ల మహాధర్నా**



**రాజమండ్రి, విశ్వం వాయిస్ న్యూస్:** జీవిత బీమా సంస్థ ఏజెంట్ల మనుగడకు భంగం కలిగించే విధంగా యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా అఖిల భారత జీవిత బీమా ఏజంట్ల సమాఖ్య (లియాఫి) పిలుపు మేరకు సోమవారం మోరంపూడి ఎల్.ఐ.సి రాజమండ్రి డివిజనల్ ఆఫీసు ఎదుట రాజమండ్రి డివిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మహాధర్నా నిర్వహించారు. సుమారు మూడు వేలమంది ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి డివిజనల్ అధ్యక్షుడు రావుల మాధవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మాధవరావు మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ఉన్నతికి దోహదపడిన దేశంలోని 14 లక్షల మంది ఏజెంట్ల మనుగడకు నష్టం కలిగించే విధంగా యాజమాన్యం ప్రవర్తించడం సరికాదన్నారు. పాలసీదారుల ప్రయోనాలకు ఇబ్బందులు వస్తాయని అన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ(లియాఫి) సెప్టెంబర్ 30 వరకు అమలులో ఉన్న పాలసీలు అన్నిటిని క్లోజ్ చేసి అక్టోబర్ ఒకటో తేదీ నుంచి కొత్త పాలసీలను ప్రవేశపెట్టడం జరిగింది.అందులో ఏజెంట్లకు కస్టమర్లకు ఇబ్బంది కలిగించే విషయాలను పొందుపరచడం జరిగింది.క్లా బ్యాక్ కమిషన్ కమిషన్ స్ట్రక్చర్ని మార్చడం మినిమం బీమా మొత్తం ని రెండు లక్షలకు పెంచడం పాలసీల్లో వయోపరిమితిని తగ్గించటంప్రీమియం రేట్లు పెంచడం జరిగింది వీటన్నిటిని వ్యతిరేకిస్తున్నామనిచెప్పారు. అక్టోబరు ఒకటి నుంచి చేస్తున్న తమ ఆందోళనను పట్టించు కోవడంలేదని విమర్శించారు.అందుకే ఇక తాడో పేడో తేల్చుకోవాలనినిర్ణయించినట్లు తెలిపారు.ఆలిండియా ఈసీ సభ్యుడు మస్తాన్ మాట్లాడుతూ తమ హక్కులను సాధించే వరకు ఆందోళన కొనసాగుతుందని చెప్పారు. త్వరలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని చెప్పారు. ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.వి.ఎస్.ఎన్. మూర్తి ( నాగబాబు )మాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి పాలసీ దారుల, ఏజెంట్ల



ప్రయోజనాలు కాపాడాలని కోరారు. ఈ మహాధర్నాలో గౌరవ అధ్యక్షులు వంగా త్రిమూర్తులు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ దొరబాబు, జోనల్ మెంబర్ సాంబమూర్తి, కోశాధికారి పిండి రెడ్డమ్మ, ఆల్ ఇండియా ఇసిమెంబర్ అరవింద్,సిడబ్ల్యుఎ డివిజన్ అధ్యక్షుడు వేమూరి శ్రీనివాస్ మహాధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. మెయిన్ బ్రాంచి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పివిఎస్ కృష్ణారావు, మెయిన్ బ్రాంచి అధ్యక్షులు గండిబోయిన శ్రీనివాసరావు, సెక్రటరీ పట్నాల సుధాకర్, రూరల్ బ్రాంచి ప్రెసిడెంట్ ఆదిమూలం సాయిబాబు, రాజమండ్రి డివిజన్ లోని 20బ్రాంచ్ ల నుండి సుమారు 3 వేలమంది ఏజెంట్ లు మహాధర్నాలో పాల్గొన్నాని విజయవంతం చేశారు.

# "ఏకాధి" లగ్జరీ సిల్వర్ స్టోర్ ఘనంగా ప్రారంభం



**హీరోయిన్ నిధి అగర్వాల్ చేతుల మీదుగా శుభారంభం**

**"ఏకాధి" బ్రాండ్ ఫ్రాంచేజిలో అందరికీ అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్తువులు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మన సంస్కృతీ సంప్రదాయాలకు తగ్గట్టు అన్ని రకాల ఆభరణాలతో "ఏకాధి"లగ్జరీ బ్రాండ్ సిల్వర్ స్టోర్ ఫ్రాంచేజి రాజమ హేంద్రవరంలో ఘనంగా ప్రారంభమైంది. అందరికీ అందుబాటు ధరల్లో ఉండే "ఏకాధి" లగ్జరీ సిల్వర్ స్టోర్ ను స్థానిక విజయ టాకీస్ సమీపంలో విశాలమైన షోరూంలో ఇస్మార్ట్ మూవీ హీరోయిన్ నిధి అగర్వాల్ చేతుల మీదుగా మంగళవారం ఉదయం అశేష జనవాహిని మధ్య ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం స్టోర్ మొత్తం పరిశీలించిన హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ రాజమహేంద్రవవరం తొలిసారిగా ప్రారంభించిన "ఏకాధి" లగ్జరీ బ్రాండ్ సిల్వర్ స్టోర్ నాణ్యమైన వస్తువులు అందరికీ అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు.ఈ ఆభరణాలు ఎంతో మన్నికతో, ఆకర్షణీయంగా ఉంటాయని తెలిపారు. ఏకాధి సంస్థ ఎండి వేణు గోపాల్ మాట్లాడుతూ రాజమండ్రిలో తొలి "ఏకాధి"లగ్జరీ సిల్వర్ స్టోర్ ప్రారంభించామని,ఇక్కడ అన్ని రకాల ఆభరణాలు అందుబాటు ధరల్లో ఉంటాయని తెలిపారు. "ఏకాధి" లగ్జరీ బ్రాండ్ సిల్వర్ స్టోర్ ఫ్రాంచేజి నిర్వాహకులు సింధు సహస్ర మరియు కార్తీక్ మాట్లాడుతు సిల్వర్ కలెక్షన్స్‌లో ప్యూర్ గోల్డ్‌లో ఏ వెరైటీస్ అయితే వస్తాయో అదే వెరైటీలు, అంతే ప్రత్యేకమైన అభరణాలు తయారు చేయడం ఏకాధి సిల్వర్ జ్యూవెలరీ ప్రత్యేకతగా పేర్కొన్నారు. ముఖ్యంగా డైమెండ్ కలెక్షన్లు, సీజెడ్ కలెక్షన్లు, విక్టోరియన్ కలెక్షన్లు,నక్షి కలెక్షన్స్ లో పాపడ బిల్లలు,నెక్లెస్‌లు, వడ్డాణాలు, గాజులు "ఏకాధి" ప్రత్యేకతలని తెలిపారు. మార్కెట్లో ఉండే అన్ని డిజైన్లు అతి తక్కువ ధరకే అందుబాటులో ఉండటం ఈ స్టోర్ లోని అతి ముఖ్యమైన అంశంగా వారు తెలిపారు. ఏకాధి జ్యూవెలరీలో ప్రత్యేకంగా తయారు చేసి, కస్టమర్లకు అందుబాటులో ఉండే ధరలోనే అమ్మడానికి ఈ స్టోర్ ను ప్రారంభించినట్లు నిర్వా హకులు తెలిపారు. ప్రతి 25 వేల రూపాయల కొనుగోలుపై 2,500 గిఫ్ట్ వోచర్,ప్రతి 50 వేల రూపాయల కొనుగోలుపై అర గ్రామ గోల్డ్ కాయిన్, ప్రతి లక్ష రూపాయల కొనుగోలుకు ఒక గ్రామ్ గోల్డ్ కాయిన్ ప్రారంభ ఆఫర్ గా ఖాతాదారులకు అంది స్తున్నట్లు తెలిపారు.ఈ ఆఫర్ సంక్రాంతి వరకు అందుబాటులో ఉంటుందన్నారు. అతిధులకు,ఆహూతులకు కార్తీక్, సింధు సహస్ర, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయ లక్ష్మి,తదితరులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే మాజీ మంత్రి చెల్లుబోయిన మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ రావు,జనసేన నాయకులు అనుశ్రీ సత్యనారాయణ ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు



శివరామ సుబ్రహ్మణ్యం, సిసిసి ఛానల్ అధినేత పంతం కొండలరావు, ది.ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, ఇన్నీసు పేట బ్యాంకు చైర్మన్ కోళ్ల అచ్యుత రామారావు (బాబు),ఆకుల శ్రీనివాస్, అశోక్ కుమార్ జైన్, బాలనాగు బలేష్ గుప్తా,ప్రసాదుల హరనాధ్,బుడ్డిగ శ్రీనివాస్, నందెపుశ్రీనివాస్, చలుమూరు శ్రీనివాస్, బైర్రాజు ప్రసాద రాజు, బూర్లగడ్డ సుబ్బారాయుడు, కనకాల రాజా, వంటెద్దు సూరిబాబు, సూరవరపు శ్రీనివాస్, తీగల రాజా, మజ్జి రాంబాబు,వలవల చిన్ని గొర్రెల సురేష్, యాళ్ల సురేష్, దాస్యం ప్రసాద్, కోడి ప్రవీణ్, దూర్వసుల సత్యనారా యణ మూర్తి,కుక్కా తాతబ్బాయ్ పులవర్తి వెంకటేష్, బొట్ల సురేష్, వి.ఉమా మహేశ్వరి, రాయవరపు గోపాల కృష్ణ, నరవ గోపాల కృష్ణ, బెజవాడ రాజ్ కుమార్, మింది నాగేంద్ర, పెదిరెడ్ల శ్రీనివాస్, జాన బుజ్జి, అడపా వరప్రసాద్, మార్గానిసురేష్, దుంగా సురేష్, మద్దాల అను, అశ్విన్ జైన్, ఇంకా పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు మిత్రులు శ్రేయోభిలాషులు,విచ్చేసి పలువురు ప్రముఖులు, విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## 17న ఎయిమ్స్ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి

**మంగళగిరి, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ప్రథమ స్నాతకోత్సవానికి ఈనెల 17వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ విభాగం సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ లోటు పాట్లు ఏమీ లేకుంటా ఏర్పాట్లు చేయాలని, రాష్ట్రపతితో పాటు రాష్ట్రం నుండి అతి ముఖ్యులు కూడా పాల్గొంటున్నందున భద్రత ఏర్పాట్లను పకడ్బందీగా ఉండాలని చెప్పారు. రాష్ట్రపతి మంగళగిరి ఎయిమ్స్‌లోకి వచ్చే, వెళ్లే రూట్లను పరిశీలించారు. స్నాతకోత్సవంలో పట్టాలు పొందినవారు రాష్ట్రపతితో ఫొటో సెషన్ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియంను, అందులో పాల్గొంటున్న వారి వివరాలను ఎయిమ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



## కంభంపాడులో లబ్ధిదార్ల వివరాల సేకరణలో బృందాలు

**చేబ్రోలు, విశ్వంవాయిస్ న్యూస్:** సామాజిక పింఛన్ల తనిఖీల్లో భాగంగా గుంటూరు జిల్లా వేజెండ్ల, పల్నాడు జిల్లా కంభంపాడు గ్రామాల్లో సోమవారం అధికారులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. పైలట్ ప్రాజెక్టుగా రెండు గ్రామాల్లో పరిశీలన చేపట్టారు. అనర్హుల ఎరివేత పేరుతో వివిధ అంశాలపై సమాచారం నమోదు చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలం కంభంపాడు సచివాలయం-2 పరిధిలోని వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్లను పరిశీలన చేశారు. ఈ సచివాలయం పరిధిలో 505 మంది లబ్ధిదార్లున్నారు. ఎంపిడిఓ ఫణికుమార్ నాయక్ సూపర్‌వైజర్‌గా డిఎల్‌డిఓ గర్భూనాయక్ ఆధ్వర్యంలో సచివాలయం పరిధిని 20 క్లస్టర్లుగా విభజించి ఒక్కో క్లస్టర్ కింద ఇద్దరు అధికారులకు 40 పింఛన్లు తనిఖీ బాధ్యతలు అప్పగించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన అధికారులు గ్రామంలో తనిఖీలు చేపట్టారు.


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

GENERAL NEWS


బుధవారం/11/డిసెంబర్/2024

www.viswamvoice.com






## డాక్టర్ పెంటగట్ల మణికుమార్ కు సేవభూషణ్ అవార్డు అందజేత




**కాకినాడ,విశ్వంవాయిస్ న్యూస్:** హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కాకినాడలో డీ కన్వేషన్ హాల్లో జరిగిన సేవభూషణ్ అవార్డులలో భాగంగా మణి అన్న బ్లడ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు, గ్లోబల్ మానవహక్కుల సంఘం సమాచార హక్కు చట్టం-2005 రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెంటగట్ల మణికుమార్ సేవ భూషణ్ అవార్డును కాకినాడ జిల్లా జడ్జి భూపతి వసంత్ కుమార్, కాకినాడ టౌన్ డి.ఎస్.పి విష్ణు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోడ్డుపాటి దాస్ ఇతర ప్రముఖులు చేతులు మీదగా సేవ భూషణ్ అవార్డును డా.పెంటగట్ల మణికుమార్ అందుకోవడం జరిగింది. బోడ్డుపాటి దాసు మాట్లాడుతూ మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, గ్లోబల్ మానవహక్కుల సంఘం సమాచార హక్కు చట్టం-2005 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.పెంటగట్ల మణి కుమార్ చేస్తున రక్తదాన సేవా కార్యక్రమాలు,నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులుకు దుప్పట్లు చీరలు పంపిణీ, అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమలు నిర్వహించుట, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు, స్కూల్ కిట్స్ పంపిణీ, భారతీయ చట్టాలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట, నిరుపేద కుటుంబాలకు హాస్పిటల్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయుట, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటలు చేయుట పలు ప్రజా సమస్యలు పరిష్కారించుట, కోవిడ్ టైంలో మాస్క్ లు, సానిటిజర్లు, వలస కూలిలకు భోజనాలు,అనేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయుట, రక్తదానలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట వంటి అనేక సేవా కార్యక్రమాలు గాను ఇప్పుడు వరుకు 440 అవార్డులు 2 డాక్టరేట్లు అందుకోవడం జరిగింది.

డాక్టర్ పెంటగట్ల మణి కుమార్ కు పలువురు స్వఛంధ సేవ సంస్థ ప్రతినిధులు, అధి కారులు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఓఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కాకినాడ జిల్లా కమిటీ నాయకులు, మనం ఫౌండేషన్ డా.చక్రవర్తి, గుంతకల్లు బ్లడ్ సర్వీస్ హనుమంతురావు, గాలిపెల్లి కుమార్,ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ఫౌండేషన్ అధ్యక్షుడు పెంకె దుర్గా ప్రసాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 11న గీతా జయంతి

### - జీవితానికి మార్గదర్శి-భగవద్గీత అవగాహన సదస్సు

**- డా.హిప్నో పద్మా కమలాకర్**

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** మనిషి జీవితానికి మార్గ దర్శకత్వం కలిగించే జీవన మంత్రం భగవద్గీత అని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు.డిసెంబర్ 11 - గీతా జయంతి సందర్భంగా సోమవారం డా.సాంబశివారెడ్డి హాస్పిటల్ లో భగవద్గీత పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఇన్చార్జి సునీతా, సెక్రెటరీ శ్రీలక్ష్మి,మాధవి, సిస్టర్స్ శాంతి, కృష్ణవేణి, ఆయాలు సత్య, అమ్మాజి, సునితా, అమరావతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ భగవద్గీత భారతీయ ఆధ్యాత్మిక సంపదలో ఒక అపార రత్నమన్నారు. దానిలోని తత్వాలను జీవితంలో ఆచరించడం అత్యవసరమని చెప్పారు. మహాభారత కాలంలో కేవలం ఒక యుద్ధమే జరిగిందన్నారు. కానీ నేటి మన జీవితాల్లో ప్రతి రోజు కొత్త యుద్ధమేనని చెప్పారు. ప్రతి సమస్య ఒక కురుక్షేత్రమేనన్నారు. ప్రతి క్షణం మనస్సులో శత్రువులా ఉత్పన్నమవుతున్న సంక్లిష్ట ఆలోచనలే నన్నారు. ఈ యుద్ధాలన్నింటికి సమాధానం కృష్ణుడు భగవద్గీతలో ఇచ్చిన 18 అధ్యాయాల్లో స్పష్టంగా ఉందన్నారు. గీతా సారం ఆధునిక ప్రపంచంలోనూ వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానోదయానికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. భగవద్గీత ఒక మహా తత్వశాస్త్ర గ్రంథమన్నారు. మనస్సు మనోభావాల వికాసానికి కీలకమైన మార్గదర్శిగా పనిచేస్తుందన్నారు. మనస్సు అశాంతిగా ఉంటే, ఆత్మజ్ఞానం ద్వారా తనిఖీ చేసుకోవచ్చున్నారు. మనం ఎవరో, మన స్వభావం ఏమిటి అన్నది అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. మనం చేస్తున్న కార్యాలు వాటి ఫలితాలను ఆశించకుండా, నిస్వార్థంగా చేయాలన్నారు. విద్యార్థులు



ఫలితాలు ఎలా ఉన్నా, చదువుల పట్ల సమాన దృష్టితో ఉండాలని తెలిపారు. కోపం మనసులో కాదు మాటలో ఉండాలని.. ప్రేమ మాటలో కాదు మనసులోనూ ఉండాలని భగవద్గీత చెపుతుందన్నారు. అబద్ధంలో ఉన్న భయం కంటే ధైర్యంలో వున్న నిజం, నిజాయితీలో వుండే గర్వం గొప్పదని తెలుపుతుందన్నారు. కష్ట సుఖాలను సమానంగా స్వీకరిస్తే మనస్సు వృద్ధిచెందించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. భగవద్గీత మానసిక వికాసాన్ని పెంచడానికి, మనస్సును శాంతంగా ఉంచడంలో, ఆరోగ్య కరమైన జీవనశైలిని ఏర్పరచడంలో, తాత్విక దృష్టిని సాధించడంలో సహాయపడుతుందని తెలిపారు.

## వేడుకను సేవగా మార్చిన అక్క చెల్లెల్లు

### వృద్ధులకు ఉన్ని దుస్తులు కాస్మెటిక్స్ నగదు పంపిణీ

### తల్లిదండ్రులు ఇచ్చిన పోకెట్ మనీని సేవకు వెచ్చించిన వైనం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చదువు రీత్యా ఒకరు ఢిల్లీలో ఉంటుండగా, మరొకరు హైదరాబాదులో ఉంటున్నారు. ఇద్దరూ తమ పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఆనవాయితీ కానీ కుటుంబానికి దూరంగా ఉండడంతో వేడుకను వాయిదా వేసుకుని మంగళవారం మధ్యాహ్నం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. శీతాకాలంలో వృద్ధుల కోసం ఉన్ని దుస్తుల తో పాటు మనిషికి 100 రూపాయల నగదు కాస్మెటిక్స్ బహుకరించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న ప్రణతి రామ్ పుట్టినరోజు పురస్కరించుకుని తల్లిదండ్రులు ఇచ్చిన నగదును సేవల కోసం కేటాయిస్తూ ఉంటామని భవతీ రామ్ తెలిపారు.దానిలో భాగంగా అక్క స్థానికంగా లేకపోవడంతో పుట్టినరోజు వేడుకలు చెల్లి వృద్ధాశ్రమంలో చేయడం జరిగిందన్నారు. ప్రణతిరామ్ పుట్టినరోజు నాడు సోదరి భవతీ రామ్ ఈ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులతో గడిపారు.ఈ అరుదైన ఘట్టం స్థానిక లాలాచెరువు రాజమండ్రి స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగింది.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ తన కుమార్తె లు ఇద్దరూ తాను చేస్తున్న సామాజిక సేవలో భాగస్వాములు కావడం వారు పుట్టిన రోజు వేడుకలను వృద్ధులకు సేవ చేయాలను కోవడం అభినందనీయమని వారికి అందరూ ఆశీస్సులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ సిబ్బంది జె కొండలరావు, కె.ధనలక్ష్మి, జి మీరాకుమారి, ఎన్ దివ్య కుమారి, ఐ.శేఖరు, ఏం హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ - అనితమ్మ కు బెదిరింపులు

## ఆంధ్రప్రదేశ్ శాంతి భద్రతలను వెక్కిరిస్తున్నాయి

**- మేడా శ్రీనివాస్, విశ్లేషణ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గతంలో పవన్ కళ్యాణ్ ను హతమార్చుటకు హైదరాబాద్ కేంద్రంగా అఘాంతకులు రెక్కి నిర్వహించి నట్లు పవన్ కళ్యాణ్ కార్యాలయం నుండి వార్తలు వెలువడ్డాయి.నేడు పవన్ కళ్యాణ్ ఉపముఖ్య మంత్రి హెూదా లో వున్నారు. అయినా బెదిరింపులు తగ్గటం లేదు . హైదరాబాద్ పవన్ కళ్యాణ్ ఇంటి సమీపంలో టాచ్చాడిన అఘాంతకులు ఏకంగా 200 కోట్లు,300 కోట్లు సుపారీ తీసుకుని పవన్ ను హతమార్చుటకు కుట్ర జరుగుతుందని అప్పుడు ఒక కార్పొరేట్ మీడియాలో పుంకాను పుంకానులుగా పొంతన లేని వార్తలు గుప్పు మనిపించారు . మరో సారి బెదిరింపులు అంటే ఇది ఏ స్థాయి సుపారీనో అంతు చిక్కటం లేదు.బహుశా రెండు మూడు రోజులు గడిచిన తదుపరి పవన్ కళ్యాణ్ ను ఫోన్ లో బెదిరించిన సుపారీ ఖరీదు 500 కోట్లు అని ఆ ఒక్క కార్పొరేట్ మీడియాలో వార్తలు చదివినా ఆశ్చర్యం లేదు. అయినా పవన్ కళ్యాణ్ ను హతమార్చాల్సిన అవసరం ఎవరికి ఉంటుంది. ఆ స్థాయి నేరారోపణలు పవన్ పై ఏ మున్నాయి.



పవన్ కళ్యాణ్ ఏదో మొక్కుబడిగా సనాతన్ హింద్ అంటేనే పవన్ కోసం కిరాయి గ్యాంగ్ లు పుట్టుకోస్తాయా! అలా అను కుంటే దశబ్దలుగా హిందూ ధర్మం, సనాతన సాంప్రదాయల కోసం అలుపెరగని పోరాటాలు సాగిస్తున్న హిందూ ధర్మ పోరాట యోధులకు ఈ స్థాయి సుపారీలతో కిరాయి గ్యాంగ్ లు ఎన్నడు తారసపడలేదు. పవన్ కళ్యాణ్ ను అంతమొందించాలి అనుకుంటున్నది ఎవరు అనే అంశం చంద్రబాబు కూటమి సర్కార్ కు ఒక ఛాలెంజ్ మారనుంది.ఇది కిరాయి గ్యాంగ్ ల పనేనా లేక ఆకతాయిల పనా ! మరేమైనా రాజకీయ ప్రయోజనాల కుట్ర కోణం దాగి వుందా ! అనే విషయం ఆంధ్రప్రదేశ్ పోలీస్ లకు తేల్చగల సామర్థ్యం వుందని ఆయన అన్నారు. హెూమ్ మంత్రి అనితమ్మను సైతం బెదిరించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.కిరాయి గ్యాంగ్ లు కుట్రలో భాగంగా దృష్టి మళ్ళించటానికి ఈ విధంగా అనితమ్మ ను కూడా రచ్చ చేస్తున్నారా..! అని అనేక అనుమానాలు వెంటా దుతున్నాయి . ఎన్నో కేసులు ఎంతో చాక చాక్యంగా కనుగోన్న నైపుణ్యం ఆంధ్ర రాష్ట్ర పోలీస్ లకు ఉంది. పవన్ కళ్యాణ్ , అనితమ్మ లను బెదిరిస్తున్న అఘాం తకులు ఎవరో త్వరిత గతిన తీల్చాల్సిన అవసరం కూటమి సర్కార్ పై వుందని, పవన్, అనితమ్మ లపై జరుగుతున్న కుట్రను చంద్రబాబు కూటమి ప్రతిష్ట త్మకంగా తీసుకుని తేల్చకపోతే కూటమి సర్కార్ శాంతి భద్రతల పర్యవేక్షణపై విమర్శలు తలెత్తే ప్రమాదం వుందని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గుర్తు చేసారు.

## విద్యార్థులకు స్థాయికి వెళ్లి బోధన చేయాలి

### పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్‌కు కృషి చేయాలి : ఆర్‌జేడీ నాగమణి

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థుల స్థాయి ఆధారంగా విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరుగుతుందని, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన సాగాలని పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ జి.నాగమణి పిలుపునిచ్చారు. మండలంలోని కొండగుంటూరులోని ఎఫ్ ఎల్ఎన్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ నాగమణి ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఒకటవ తరగతి విద్య పునాదిగా ఉంటుందని, విద్యార్థికి భాష, గణితంలో అవసరమైన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యా యులకు ఓర్పు, సహనం ఆభరణాలుగా ఉండా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో నమ్మకం కలిగించేలా బోధన చేయాలని, అప్పుడే ప్రాథమిక పాఠశాలలు పూర్వ వైభవాన్ని పొందుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌రోల్‌మెంట్ ఆందోళనకరంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు అవగాహన చేసుకుని, వచ్చే విద్యా సంవత్సరానికి ముందే ఎన్‌రోల్‌మెంట్‌కు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని, విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరిగే విధంగా



బోధన చేపట్టాలన్నారు. ట్రైనింగ్ సెంటర్ నిర్వహిస్తున్న తీరును కోఆర్డినేటర్ పి.రాంబాబు ఆర్‌జేడీ నాగమణికి వివరించారు. కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన 250 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. అకడమిక్ పరంగా ఉపాధ్యాయులకు అందుతున్న కంటెంట్‌పై కేఆర్పీలు, డీఆర్పీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో కలిసి ట్రైనింగ్ సెంటర్‌లో మధ్యాహ్న భోజనాన్ని రుచిచూశారు. ట్రైనింగ్ సెంటర్ జరుగుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో డైట్ లెక్చరర్ సుజాత రత్నం, మండల విద్యాశాఖాధికారులు సీహెచ్‌వీ సోమిరెడ్డి, ప్రథమ్ స్టేట్ అబ్జర్వర్ ధనిమిరెడ్డి గీతారమ్య ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ వంశీకృష్ణ, వి.నాగేశ్వరి, కీ రిసోర్స్ పర్సన్స్ ఈశ్వర్, కొండలరావు, గౌతమ్‌కృష్ణ, డీఆర్పీలు పాల్గొన్నారు.

### దళిత పేదలకు

## ప్రభుత్వం, పోలీస్ అండగా ఉంటాం

### - ఎస్పీని కలిసిన ఆకుమర్తి చిన్నా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ నేషనల్ ఎస్సీ కమిషన్ స్టేట్ కోఆర్డినేటర్ మరియు రీజనల్ ఎస్సీ టిడిపి కోఆర్డినేటర్ ఆకుమర్తి చిన్నా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మర్యాద పూర్వకంగా కలిసి పలు ఎస్సీ ఎస్టీ కేసులు మరియు జనరల్ విషయాలు పై ఎస్పీతో చర్చించారు. ఇటీవల కడియం మహిళ హత్య కేసులో 174 కేసు నమోదు చేసి వదిలేయకుండా చాలా కీలకంగా వ్యవహరించి కేసును చేదించి ముద్దాయిలని అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించి బాధితులకు న్యాయం జరిగేలా చేసారు.అలాగే దళిత పేద వర్గాలకు సత్వరమే న్యాయం అందిస్తున్నందుకు ఎస్పీ ని ఆకుమర్తి చిన్నా హృదయ పూర్వకంగా అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ దళిత పేదలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారి పక్షాన ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ పని చేస్తుందని అట్టడుగున ఉన్న ప్రతి వర్గానికి మేలు చేయడానికి పోలీస్ శాఖ ఉన్నదని ఎక్కడైన ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపిన ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి పోలీస్ శాఖను ఉపయోగించు కోవాలని ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లల పట్ల పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండి వారికి సహాయం చేస్తుందని తెలియజేశారు.

### ప్రతి వ్యక్తికి మతం కన్నా

## మానవత్వం మిన్న : కంబాల

**నరసన్న శాశ్వత పందిరికి నాలుగు లక్షల విరాళం**

**జనవరి 25న పదివేల మందితో భాజపా తీర్థం**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి వ్యక్తికి మతం కన్నా మానవత్వం గొప్పదని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ సేవాసమితి అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యే శ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకొండ



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వివాహ, సంతాన సౌభాగ్యానికి ఆరాధ్యదైవం అన్నారు. సుబ్రహ్మణ్య స్వామికి వస్తు రూపంలో భారీ విరాళాన్ని అందజేస్తానన్నారు. కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవాల్లో భాగంగా శాశ్వత పందిరికి నాలుగు లక్షల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ప్రతి వ్యక్తిలో మానవత్వం పరిమళించి, మానవసేవే మాధవసేవగా గుర్తించాలన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా రామసేన కమిటీ గ్రామాల్లో పర్యటించి, వితంతువులకు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మూర్తులను గుర్తించి, ప్రతినెల వారి ఇంటికి 25 కేజీల బియ్యం అందజేస్తున్నామన్నారు. జనవరి 25వ తేదీన సుమారు పదివేల మందితో భారతీయ జనతాపార్టీ తీర్థం తీసుకుంటున్నాన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ నరేంద్ర మోడీ తోటే సాధ్యమని, ఆయనకు మనందరం వెన్నుదన్నుగా నిలవాలన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కమిటీ ఆధ్వర్యంలో కంబాల, దాసరి తమ్మన్నదొర లను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తాడి హరి చంద్రప్రసాద్ రెడ్డి, నీరుకొండ బాబ్జి, కటకం సత్యనారాయణ, గరగ శ్రీధర్, కామిశెట్టి దొర బాబు, వరసాల ప్రసాద్, అయ్యప్ప, రాంబాబు, మద్దిపాటి రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఓటీటీలోకి తంగలాన్



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో పా రంజిత్ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో జ్ఞానవేల్ రాజా నిర్మించిన 'తంగలాన్' సినిమా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తమిళ్‌తో పాటు దేశవ్యాప్తంగా విడుదల అయ్యింది. తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ విడుదల అయిన ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినా వసూళ్ల విషయంలో నిరాశ మిగిలింది. సినిమా తమిళనాడు మినహా ఎక్కడా భారీ వసూళ్లు సొంతం చేసుకోలేక పోయింది. సినిమాపై చాలా అంచనాలు పెట్టుకున్న ప్రేక్షకులు తీవ్రంగా నిరాశ వ్యక్తం చేశారు. బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయిన తంగలాన్ సినిమా ఎట్టకేలకు ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సాధారణంగా ఫెయిల్యూర్ సినిమాలూ మూడు వారాల్లోనే ఓటీటీ ద్వారా వస్తున్నాయి. కనీసం నాలుగు వారాల్లో అయినా ఓటీటీ ద్వారా విడుదల కావాల్సి ఉంది. కానీ ఈ సినిమా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు రావడం కోసం ఏకంగా నాలుగు నెలల సమయం పట్టింది. సినిమా యొక్క డిజిటల్ రైట్స్ కొనుగోలు చేసిన నెట్ ఫ్లిక్స్ వారితో నిర్మాతలకు ఆర్థికపరమైన విభేదాలు వచ్చాయని, అందుకే సినిమా స్ట్రీమింగ్‌కి ఇన్నాళ్ల సమయం పట్టిందని అంటున్నారు. ఎట్టకేలకు వివాదాలు అన్ని పరిష్కారం కావడంతో నెట్ ఫ్లిక్స్ ద్వారా సినిమా స్ట్రీమింగ్ మొదలు అయ్యింది. ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు ఇది గుడ్ న్యూస్‌గా చెప్పుకోవాలి. ఈమధ్య కాలంలో చాలా మంది ప్రేక్షకులు సూపర్ హిట్ టాక్ వస్తేనే థియేటర్‌కి వెళ్లాలి అనుకుంటున్నారు. యావరేజ్ టాక్ వచ్చిన సినిమాల ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తూ ఉంటారు. కనుక ఓటీటీ లో ఈ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ తమిళ సినీ వర్గాల వారితో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విక్రమ్ విభిన్నమైన నాలుగు పాత్రల్లో కనిపించడంతో ఆయన ఫ్యాన్స్ ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తున్నారు.

# ఇనాయా మనోహర రూపం



ఇనాయా సుల్తానా తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటి. ఆమె 2022లో ఏవుమ్ జగత్ సినిమాతో తన కెరీర్‌ను ప్రారంభించింది. ఈ సినిమా ఆమె ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి ఆమెకు అభిమానుల మధ్య మంచి గుర్తింపు వచ్చింది. ఆమె నటన చాలా మంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. బుజ్జి ఇలా రా, నట రత్నాలు మరియు యద్భావం తద్ భవతి వంటి చిత్రాలలో ఆమె చేసిన పనికి ప్రశంసలు అందుకుంది. ఆమె పాపులారిటీని నిజంగా పెంచిన ఒక క్షణం డ్యాన్స్ వీడియో. ఈ వీడియోలో ఇనయ మరియు ఆర్జీవీ ఉన్నారు. ఇది త్వరగా వైరల్ సంచలనంగా మారింది. చాలా మంది ఈ వీడియోను షేర్ చేసి వీక్షించారు. ఇది ఇనాయకు పెద్ద సంఖ్యలో అభిమానులను సంపాదించడంలో సహాయపడింది. ఆమె సహజమైన ప్రతిభ మరియు మనోహరమైన వ్యక్తిత్వం చాలా మంది హృదయాలను గెలుచుకుంది. అభిమానులు ఆమె శైలిని అభినందిస్తున్నారు. ఆమె తరచుగా తన జీవితం మరియు పని గురించి సోషల్ మీడియాలో అప్‌డేట్‌లను పంచుకుంటుంది. ఇనాయ యొక్క ఫ్యాషన్ ఎంపికలు చాలా దృష్టిని ఆకర్షిస్తాయి. ఆమె ఇటీవలి దుస్తుల ఎంపిక చాలా మందిని ఆకర్షించింది. ఇది ఆమె ప్రత్యేక శైలి మరియు విశ్వాసాన్ని ప్రదర్శించింది. ఫ్యాషన్ ద్వారా ఆమె తన భావాలను ఎలా వ్యక్తీకరిస్తుందో ఆమె అభిమానులు ఇష్టపడతారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇనాయా ఆకర్షణీయమైన ఉనికిని కలిగి ఉంది. ఆమె తన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే చిత్రాలు మరియు వీడియోలను పంచుకుంటుంది. ఆమె ఇటీవలి పోస్ట్‌లలో ఒకటి ఆమెను అందమైన దుస్తులలో చూపిస్తుంది. ఆమె సరదాగా క్యాప్షన్ ఇచ్చింది. దుస్తులు ఆమె శైలిని సంపూర్ణంగా మెచ్చుకున్నాయి.

# దబాంగ్ ది టూర్ - రీలోడెడ్ ఈవెంట్‌లో పటానీ

గుండెకు ఎలా గాయం చేయాలో దిశా పటానీ బాగా తెలుసు.. తాజా ఇన్‌స్టా పోస్ట్ దీనికి రుజువు. దిశా ఇటీవల దుబాయ్‌లో జరిగిన దబాంగ్ ది టూర్ – రీలోడెడ్ ఈవెంట్‌లో ప్రదర్శన ఇచ్చింది. ఈ ప్రదర్శన నుంచి అద్భుతమైన ఫోటోలను షేర్ చేస్తోంది. ఫోటో డంప్ నుంచి ఈ ప్రత్యేక ఫోటో అందరి దృష్టిని విపరీతంగా ఆకర్షిస్తోంది. టూర్ లో దిశా ఏ రేంజులో దుమ్ము దులిపేసిందో ఈ ఒక్క ఫోటో లీకిచ్చింది. టూ పీస్ లో స్టన్నింగ్ దిశా పటానీ అందచందాలు మతులు చెడగొట్టాయి. డిజైనర్ గౌన్ నూడిల్ పట్టీలు.. సీక్విన్డ్ బ్రాలెట్ .. ప్లంజింగ్ నెక్‌లైన్ ఓవరాల్ గా దిశా సెలక్షనే మ్యాడ్‌నెస్ పెంచుతుంది. దీనికి కాంబినేషన్ గా బ్యాక్‌లెస్ టాప్ రిఫ్లెక్టివ్ మిర్రర్స్‌తో అలంకరించిన మ్యాచింగ్



స్కర్ట్‌తో స్టన్నర్‌గా మార్చింది. దిశా స్పెషల్ లుక్ 80లలో డిస్కో క్వీన్ ని తలపించింది. ఆ చిందరవందర జుత్తు.. భుజాలపై అలలుగా ఎగసిపడుతుంటే ఆ మత్తు కళ్లు దిశా బోల్డ్ నెస్ ని మరింత పెంచాయి. ఎంపిక చేసుకున్న బోల్డ్ డ్రెస్ కి తగ్గట్టుగానే, ఇన్‌స్టాలో దిశా షేర్ చేసే ప్రతి లుక్ కారణంగా హెడ్ టర్నర్ గా మారుతోంది. ఇప్పుడు అంతకుమించి కొత్త లుక్ తో ఆశ్చర్యపరిచింది. ఎయిటీస్ లో పాపులరైన ఐ యామ్ ఏ డిస్కో డ్యాన్సర్.. సాంగ్‌ని యూత్ ఇప్పుడు మరోసారి గుర్తు చేసుకుంటోంది.

క్రీడా వాయిస్

## ట్రావిస్ హెడ్‌కు మందలింపు!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్, ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్‌లపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కఠిన చర్యలు తీసుకుంది. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో ఈ ఇద్దరూ క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించి ఐసీసీ నియామావళిని ఉల్లంఘించిన విషయం తెలిసిందే.దాంతో ఐసీసీ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంది. మహమ్మద్ సిరాజ్ మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించిన ఐసీసీ.. ట్రావిస్ హెడ్ మందలించింది. గత 24 నెలల్లో తొలి తప్పిదం కావడంతో ఇద్దరికి ఒక్కో డీ–మెరిట్ పాయింట్ కేటాయించింది.అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో విధ్వంసకర శతకంతో చెలరేగిన ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసిన సిరాజ్.. ఆగ్రహంగా సంబరాలు చేసుకున్నాడు. దాంతో సహనం కోల్పోయిన ట్రావిస్ హెడ్ అసభ్య పదజాలం ఉపయోగించగా.. సిరాజ్ 'ఛల్ పో బే.. పో'అన్నట్లు సైగలు చేశాడు. ఈ ఘటన తీవ్ర వివాదాస్పదమవ్వగా.. మాజీ క్రికెటర్లు సిరాజ్‌ను తప్పుబట్టారు. అయితే ఈ గొడవలో ఇద్దరిది తప్పు ఉందని, అభ్యంతకరమైన పదజాలం, అసభ్య సైగలు చేశారని ఐసీసీ పేర్కొంది. తమ తప్పిదాలను ఇద్దరు ఆటగాళ్లు మ్యాచ్ రిఫరీ ముందు అంగీకరించడంతో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని తమ ప్రకటనలో స్పష్టం చేసింది. 'సిరాజ్ ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5ని ఉల్లంఘించాడు. ఈ రూల్ ప్రకారం ఆటగాళ్లతో పాటు ఆటగాళ్ల సపోర్ట్ స్టాఫ్‌ను అసభ్యకర పదజాలంతో దూషించడం, సైగలు చేయడం, ఆగ్రహంతో కూడిన రియాక్షన్ ఇవ్వడం తప్పిదం. దాంతో అతని మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధిస్తూ చర్యలు తీసుకున్నాం.ట్రావిస్ హెడ్ ఆర్టికల్ 2.13ని ఉల్లంఘించాడు. ఈ నియమం ప్రకారం అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఆటగాళ్లు, వారి సహాయక సిబ్బంది, అంపైర్లు, మ్యాచ్ రిఫరీలను తిట్టడం నేరం. దాంతో అతన్ని మందలించాం. గత రెండేళ్లలో తొలి తప్పిదం కావడంతో ఇద్దరికీ చెరో డీ–మెరిట్ పాయింట్ కేటాయించాం. ఇద్దరు ఆటగాళ్లు తమ తప్పిదాలను మ్యాచ్ రిఫరీ ముందు అంగీకరించారు.

## ఓ 13 ఏళ్ల కుర్రాడు భారీ సిక్స్ కొట్టగలడా?



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ వయసుపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ జునైద్ ఖాన్ సందేహం వ్యక్తం చేశాడు. అండర్ 19 ఆసియాకప్ 2024లో వైభవ్ సూర్యవంశీ సిక్స్ హిట్టింగ్ సామర్థ్యం చూసి అవాక్కైన ఈ పాక్ ఆటగాడు.. అతనికి 13 ఏళ్ల వయసంటే నమ్మశక్యంగా లేదని అభిప్రాయ పడ్డాడు. ఎక్స్‌వేదికగా వైభవ్ సూర్యవంశీ కొట్టిన ఓ భారీ సిక్సర్ వీడియోను షేర్ చేసిన జునైద్ ఖాన్..'నిజంగా ఓ 13 ఏళ్ల కుర్రాడు ఇలాంటి భారీ సిక్స్ కొట్టగలడా?' అని ప్రశ్నించాడు. దాంతో వైభవ్ సూర్యవంశీ వయసుపై తీవ్ర చర్చ జరుగుతోంది. సూర్యవంశీ తప్పుడు బర్త్‌డే సర్టిఫికేట్స్‌తో ఏజ్ ఫ్రాడ్ చేసి ఉండొచ్చని కొంతమంది నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఇప్పటికే ఈ ఆరోపణలపై సూర్యవంశీ తండ్రి సంజీవ్ స్పందించారు. తన కొడుకు ఎలాంటి ఏజ్ ఫ్రాడ్ చేయలేదని, 8 ఏళ్ల వయసులోనే బీసీసీఐ బోన్ టెస్ట్‌కు హాజరయ్యాడని చెప్పాడు. మరోసారి టెస్ట్ చేయాలనుకుంటే చేసుకోవచ్చని సవాల్ విసిరాడు. '8 ఏళ్ల వయసు ఉన్నప్పుడే వైభవ్ సూర్యవంశీకీ బీసీసీఐ బోన్ టెస్ట్ జరిగింది. ఇప్పటికే అతను అండర్ 19 జట్టు తరఫున ఆడాడు. మేం ఎవరికీ భయపడం. మళ్లీ వయసు నిర్ధారిత పరీక్ష చేయించుకునేందుకు సూర్య సిద్ధం'అని సంజీవ్ తెలిపాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 6 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 పరుగులతో అజేయంగా నిలిచిన సూర్య.. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో అదే జోరు కనబర్చాడు.6 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67 పరుగులతో సత్తా చాటాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్లో మాత్రం వైభవ్ సూర్యవంశీ దారుణంగా విఫలమయ్యాడు. 9 పరుగులే చేసి వెనుదిరిగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిపాలైంది.

## ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డుపై కన్నేసిన నితీశ్‌రెడ్డి!

అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయం చవిచూసింది. అన్ని విభాగాల్లో విఫలమై సిరీస్‌లో ఆధిక్యాన్ని 1–1తో సమం చేసుకుంది. ఓటమి పాలైనప్పటికీ భారత శిబిరంలో నితీశ్ కుమార్ రెడ్డి ప్రదర్శన ఓదార్పు ఇచ్చింది. ఈ యువ ఆల్‌రౌండర్ రెండు ఇన్నింగ్స్‌ల్లో టీమిండియా ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.ఛేదనలో నితీశ్ కుమార్ రెడ్డి 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఆరు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఈ తెలుగు తేజం 54 బంతుల్లో 42 పరుగులు చేశాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు సాధించాడు. ఈ క్రమంలో నితీశ్ రెడ్డి అరుదైన రికార్డు కూడా నెలకొల్పాడు. ఏడో స్థానంలో లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ ఆర్డర్‌లో వచ్చి ఓ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ టాప్ స్కోరర్‌గా నిలిచిన భారత నాలుగో బ్యాటర్‌గా చందు బోర్డే, ఎంఎస్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్ సరసన నితీశ్ రెడ్డి నిలిచాడు.అయితే నితీశ్ రెడ్డి మరో అరుదైన రికార్డుపై కన్నేశాడు. మరో ఆరు సిక్సర్లు సాధిస్తే ఆస్ట్రేలియాలో టెస్టు ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన పర్యాటక జట్టు బ్యాటర్‌గా నితీశ్ చరిత్ర సృష్టిస్తాడు. కంగారూల గడ్డపై సుదీర్ఘ ఫార్మాట్‌లో క్రిస్ గేల్, వివ్ రిచర్డ్స్ 12 సిక్సర్లు సాధించి సంయుక్తంగా రికార్డు



కొనసాగిస్తున్నారు. కాగా, తొలి రెండు టెస్టుల్లోనే నితీశ్ ఏడు సిక్సర్లు బాదాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బొలాండ్ బౌలింగ్‌లో రెండేసి సిక్సర్లు, మిచెల్ మార్ష్, మిచెల్ స్టార్క్, లబుషేన్ బౌలింగ్‌లో ఒక్కో సిక్సర్ బాదాడు. ఈ క్రమంలో ఇప్పటికే ఆస్ట్రేలియాలో ఫాస్ట్ బౌలింగ్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన భారత బ్యాటర్‌గా నితీశ్‌రెడ్డి మరో అరుదైన ఘనత అందుకున్నాడు. పేస్ బౌలింగ్‌లో ఆరు సిక్సర్లు బాదాడు. అంతకుముందు ఈ రికార్డు జహీర్ ఖాన్, రిషభ్ పంత్, అజింక్య రహానె, రోహిత్ శర్మల పేరిట సంయుక్తంగా ఉండేది.

## ఈ ఏడాది నింగికెగిసిన క్రీడా దిగ్గజాలు



ఫుట్‌బాల్ ప్రపంచకప్ విజేతలు ఫ్రాంజ్ బెకెన్‌బౌర్, మారియో జగాల్లో.. భారత క్రికెట్ గ్రేట్ వాల్ అన్షుమాన్ గైక్వాడ్‌తో పాటు ఇతర క్రీడా దిగ్గజాలు ఈ ఏడాదే మరణించారు. అసాధారణ ప్రదర్శనతో పాటు సంచలన విజయాలతో అభిమానుల మనసులను గెలుచుకున్న క్రీడా తారాలు ఈ ఏడాదే నేల రాలారు. తమదైన ఆటతో క్రీడా ప్రపంచంపై ముద్ర వేసిన దిగ్గజాలు శాశ్వత విశ్రాంతి తీసుకున్నారు. ఈ ఏడాది ముగుస్తున్న నేపథ్యంలో వారిని ఒకసారి స్మరించుకుందాం.! ఫ్రాంజ్ బెకెన్ బౌర్ అకాల మరణం ఫుట్‌బాల్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. మైదానంలో అసాధారణ ప్రదర్శనతో పాటు అతని నాయకత్వం ఫ్రాంజ్ బెకెన్‌బౌర్‌ను ఓ ఐకాన్ ఆటగాడిగా నిలబెట్టాయి. ఆటగాడిగా.. కోచ్‌గా ఫిఫా ప్రపంచకప్ గెలిచిన ముగ్గురు వ్యక్తుల్లో ఫ్రాంజ్ బెకెన్‌బౌర్ ఒకరు. మైదానంలో అతను సాధించిన ఘనతలు అసాధారణమైనవి. 78 ఏళ్ల వయసులో ఫ్రాంజ్ బెకెన్‌బౌర్ తుది శ్వాస విడిచాడు. ఫ్రాంజ్ బెకెన్‌బౌర్ మరణానికి నివాళిగా ఆయన మాజీ ఫుట్‌బాల్ క్లబ్ బయెర్న్ ముంచి జెర్సీ నెంబర్ 5కి రిటైర్మెంట్ ప్రకటించింది.దిగ్గజ క్రికెటర్ అన్షుమాన్ గైక్వాడ్ మరణం ఈ ఏడాది భారత క్రికెట్‌లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. క్యాన్సర్‌తో సుదీర్ఘ పోరాటం చేసిన ఆయన 71 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారు. గైక్వాడ్ 40 టెస్ట్ మ్యాచ్‌లు మరియు 15 వన్డేలు ఆడారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2000లో రన్నరప్‌గా నిలిచిన భారత జట్టుకు కోచ్‌గా కూడా అన్షుమన్ గైక్వాడ్ పనిచేశారు. అటు ఆటగాడిగా.. ఇటు కోచ్‌గా గైక్వాడ్.. భారత క్రికెట్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించారు. గ్రేట్ ఇంగ్లీష్ బౌలర్ డెరెక్ అండర్‌వుడ్ ఈ ఏడాదే తుది శ్వాస విడిచారు. డెడ్లీ స్పిన్ బౌలర్‌గా పేరొందిన అండర్‌వుడ్.. మూడు దశాబ్దాల కెరీర్‌లో మొత్తం 1087 మ్యాచ్‌లు ఆడి 3037 వికెట్లు పడగొట్టాడు. అతను 1966–1982 మధ్య ఇంగ్లండ్ తరఫున 86 టెస్టులు, 26 వన్డేలు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అండర్‌వుడ్.. 297 టెస్ట్ వికెట్లు, 32 వన్డే వికెట్లు ఉన్నాయి. బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం మారియో జాగల్లో 92 ఏళ్ల వయసులో ఈ ఏడాదే తుది శ్వాస విడిచారు. జాగల్లో ఏకంగా నాలుగు సార్లు ఫిఫా ప్రపంచకప్ గెలిచారు. ఇందులో రెండు సార్లు ఆటగాడిగా.. మరో రెండు సార్లు కోచ్‌గా విశ్వ టైటిల్‌ను అందుకున్నాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com